తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఎల్ ఐసీ ఊపిరి తీసేస్తారా..?

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి)లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)లకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వజూపుతుంది. ఇదే జరిగితే, సంస్థ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) లో విదేశీ పెట్టుబడిదారులు కూడా పాల్గొనే వీలు కలుగుతుంది. ఎల్ఐసిలో ఎఫ్‌డిఐ అనుమతికి సంబంధించిన ప్రతిపాదనపై ఆర్థిక సేవల విభాగం, పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపమ్) గతంలో చర్చలు కూడా జరిపాయి. ఎల్ఐసిలో ఎక్కువ వాటాను ఒకటే విదేశీ పెట్టుబడి సంస్థ కొనుగోలు చేసేలా వీలు కల్పించడమే ఈ చర్చల సారాంశం. ఇప్పటికే దేశీయ బీమా రంగంలో 74 శాతం వరకు ఎఫ్‌డిఐకి నేరుగా అనుమతి ఉంది. కానీ ఈ నిబంధన ఎల్ఐసికి వర్తించదు. ఎందుకంటే ప్రజల చిన్న మొత్తాల పొదుపును ప్రీమియంల రూపంలో సమీకరించి, తద్వారా దేశ సర్వతోముఖాభివద్ధికి తోడ్పడే లక్ష్యంతో ఎల్ఐసిని పార్లమెంటు చట్టం ద్వారా 1956లో ఏర్పరిచారు కాబట్టి. అలాంటి ఎల్ఐసిలోకి ఎఫ్‌డిఐలను అనుమతిస్తే అతి పెద్ద విదేశీ పెన్షన్ ఫండ్‌లు, బీమా సంస్థలు దేశంలోనే అతి పెద్ద ఐపిఒగా భావిస్తున్న ఎల్ఐసి పబ్లిక్ ఇష్యూలో పాల్గొనే వీలుంటుంది. ఇది దేశ ప్రజలకు ప్రమాదకరమైనప్పటికీ బీమా రంగ ప్రభుత్వ దిగ్గజం ఎల్ఐసిలో వాటాలను విక్రయించడానికే వాణిజ్యం, పరిశ్రమల శాఖ ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) విధానాల సవరణకు నడుం బిగించింది. బీమా రంగానికి చెందిన ప్రస్తుత విధానాలు ఎల్ఐసి డిజిన్వెస్ట్‌మెంట్‌కు అనుమతించవని, దీంతో మార్గదర్శకాలను సవరించాల్సిందేనని, వెరసి ఎఫ్‌డిఐ విధానాలు మరింత సరళీకరించి వీలైనంత త్వరగా సవరించిన విధానాలను ప్రకటిస్తామని పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డిపిఐఐటి) కార్యదర్శి అనురాగ్ జైన్ ప్రకటించారు. ఎల్ఐసి ప్రత్యేక చట్టంలో విదేశీ పెట్టుబడులకు అవకాశం లేదు కాబట్టే ఐపిఒను పూర్తి చేసి దాని ద్వారా నిధుల సేకరణతో ఎల్ఐసిలో వాటాలు ఉపసంహరించుకోవాలనేదే కేంద్రం ఎత్తుగడ. అందుకోసమే ఎల్ఐసి చట్టానికి సవరణలు తీసుకొచ్చే ప్రక్రియను మొదలు పెడుతున్నాయి. ప్రస్తుతం ఎల్ఐసి చట్టం ప్రకారం దేశీయ ఇన్వెస్టర్లు మాత్రమే ఆ సంస్థలో వాటాల కొనుగోలుకు నిబంధనలు పర్మిట్ చేస్తున్నాయి. బీమా రంగంలో 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)లకు అనుమతులు ఉన్నా ఎల్ఐసికి ఈ నిబంధనలు వర్తించవు గాబట్టి ఇన్వెస్టర్లను అనుమతించడానికే ఎల్ఐసి చట్టానికి సవరణలు తీసుకొస్తున్నారు. ఇలా ఎల్ఐసి చట్టాన్ని సరళతరం చేస్తే విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టొచ్చు. ప్రస్తుతం ఉన్న ఎఫ్‌డిఐ పాలసీ ప్రకారం దేశీయ బీమా రంగంలో నేరుగా 74 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తారు. అయితే ప్రత్యేక చట్టం కింద ఎల్ఐసి ఉన్నందున ఈ నిబంధనలు దానికి వర్తించవు. ఈ నేపథ్యంలోనే దేశ చరిత్రలోనే అతి పెద్దది కానున్న ఎల్ఐసి ఐపిఒ ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వ శాఖలు చురుగ్గా చర్యలు చేపట్టి జయప్రదంగా ఎల్ఐసి ఐపిఒ ముగియడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఎల్ఐసిని లిస్టింగ్ చేసే ప్రక్రియలో భాగంగా ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న దీపంకు సలహాదారులుగా డెలాయిట్ కంపెనీ, ఎస్‌బిఐ కాప్స్ కంపెనీలను నియమించింది. ఎల్ఐసి నిజ విలువ మదింపు చేయడానికంటూ మిల్లిమాన్ కంపెనీని కూడా నియమించింది. అంతిమంగా ఎల్ఐసిలో వాటాలు అమ్మి ఆర్థిక లోటును పూడ్చుకునే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. అయితే ఇక్కడ మనం ఆలోచించాల్సిన విషయమేమంటే మన దేశ బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని పెంచాల్సిన అవసరం ఏమాత్రం లేదు. ఎందుకంటే ఐఆర్‌డిఎ చట్టం-1999 ద్వారా బీమా రంగంలో 26 శాతం విదేశీ ఈక్విటీని అనుమతించారు. తదనంతరం ఎఫ్‌డిఐ పరిమితిని 2015 సంవత్సరంలో 26 శాతం నుంచి 49 శాతానికి పెంచారు. ఇప్పుడు ఈ పరిమితిని 49 నుండి 74 శాతానికి పెంచి బీమా సంస్థలలో కూడా విదేశీ యాజమాన్యాన్ని అనుమతించాలనేదే కేంద్ర ప్రభుత్వ నాటకం. మన దేశ బీమా రంగంలోకి ప్రవేశించిన పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల విస్తరణ కోసం దేశం వెలుపల భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కొన్ని కార్పొరేట్ బీమా సంస్థలు ఇప్పటికే స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయ్యి, మార్కెట్ల ద్వారా మూలధనాన్ని సమీకరించే స్థితిలోనే ఉన్నాయి. కనుక దేశీయ బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల అవసరమే లేదు. ఒకవేళ బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడులను ఎక్కువగా అనుమతిస్తే అవి దేశీయ పొదుపుపై పట్టు, నియంత్రణ సాధిస్తాయి. గతంలో ప్రపంచ వ్యాప్త అనుభవాలను బట్టి చూస్తే విదేశీ పెట్టుబడులు, దేశీయ పొదుపుకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని నిరూపితమైంది. ఇప్పటికే 49 శాతం పరిమితితో ఉండాల్సిన విదేశీ పెట్టుబడులు జీవిత బీమాలో 35.36 శాతం, సాధారణ బీమాలో 23.66 శాతంగా మాత్రమే ఉన్నాయి. అందువల్ల బీమా పరిశ్రమలో విదేశీ పెట్టుబడులను 49 శాతం నుంచి 74 శాతానికి పెంచడానికి ఎటువంటి హేతుబద్ధత లేదు. గత ఇరవై సంవత్సరాల కాలంలో ఇప్పటి దాకా ఎఫ్‌డిఐ ల ద్వారా దేశ బీమా రంగంలోకి వచ్చిన రూ. 10 వేల కోట్ల పెట్టుబడులలో అధిక భాగం స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికే ఉపయోగించారు తప్ప దేశంలో మౌలిక వసతుల కల్పన కోసం ఏ మాత్రమూ ఉపయోగపడలేదు. ఇప్పటి వరకూ లిస్టింగ్ అయిన ప్రైవేటు బీమా కంపెనీల బ్యాలెన్స్ షీట్లు చూస్తే, దేశ నిర్మాణం, మౌలిక వనరుల ప్రయోజనాల కోసం అవి పెట్టిన పెట్టుబడులు నామమాత్రమే అని అర్థం అవుతుంది. కాబట్టి బీమా రంగంలో ఎఫ్‌డిఐలను పెంచడం, విదేశీ యాజమాన్యాన్ని అనుమతించడం లాంటి నిర్ణయాలన్నీ భారతదేశంలోని ప్రజల విలువైన పొదుపును విదేశీ శక్తుల చేతికి అప్పగించడమే అవుతుంది. ఇక్కడ మరో ప్రమాదకరమేంటంటే ఎల్ఐసిలో వాటాల అమ్మకం పేరుతో ప్రభుత్వ పెట్టుబడుల్ని ఉపసంహరించడమంటే అది ప్రైవేటీకరణ దిశగా వేస్తున్న తొలి అడుగే. ప్రజల సొమ్ము ప్రజల సంక్షేమానికే అనే లక్ష్యంతో నాటి నుండి నేటి వరకు విజయవంతంగా ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న ఎల్ఐసి ఒక పారదర్శక సంస్థ. ఇది ప్రతి నెలా రెగ్యులేటర్ ఐఆర్‌డిఎ కి తన పని తీరు నివేదికలను సమర్పించి పార్లమెంట్ పరిశీలనకు తన జమ, ఖర్చులు, ఎకౌంట్ పుస్తకాలను పెడుతుంది. మరి ఇంత పారదర్శకంగా ఈ సంస్థ పని చేస్తున్నప్పుడు ఇంకేం పారదర్శకత కావాలి? భారత ఆర్థిక వ్యవస్థలో ప్రతి సంవత్సరం రూ. 3.5 లక్షల కోట్ల నుంచి రూ. 4 లక్షల కోట్లు వరకు నిధులను పెట్టుబడులుగా పెట్టగల ఎల్ఐసి సంస్థకు నిధుల కోసం మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి లేదు. ఎల్ఐసిలో వాటాలను అమ్మే అవసరం లేకుండానే, ఆ లక్ష్యాన్ని మించి మరీ నిధులు సమకూరే అవకాశం ఉంది.

## పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పెబ్బేరు, జనవరి 09(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని ఎంఆర్సీ భవనం ముందు పీఆర్టీయూ సంఘం నూతన క్యాలెండర్ ను సోమవారం మండల అధ్యక్షుడు దోడ్ల దయానంద్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మండల విద్యాధికారి జయరాములు మరియు ఉపాధ్యాయులంతా కలసి క్యాలెండర్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ నిరంతర పోరాటం చేస్తోందని గుర్తు చేశారు. పదోన్నతులకు టెట్ ఉత్తీర్ణత ఉత్తర్వుల నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజు, వనపర్తి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్, శ్రీ రంగాపురం మండల అధ్యక్షులు చిన్న రాములు, పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు అశోక్ వర్ధన్ రెడ్డి, మండల కార్యదర్శి దామోదర్, ఉపాధ్యాయులు శ్రీవిద్య, పుష్ప కుమారి, ప్రసన్నలక్ష్మి, జ్ఞానలక్ష్మి, సుమిత్రమ్మ, వెంకటరమణమ్మ, రామకృష్ణ, రంగారెడ్డి, అనురాధ, నారాయణ, సుదర్శన్, రామచందర్, రంగస్వామి, శ్రీనివాసులు, నాగరాజు, రాఘవేంద్ర సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 25 26 27 దర్గా ఉర్సు మహోత్సవానికి
### ఉన్నత అధికారుల సమీక్ష సమావేశం





పాలకవీడు, జనవరి 09(తీన్మార్ న్యూస్): జనవరి 25 26 27 తారీకులలో జానపాడు దర్గా ఉరుసు మహోత్సవం జరగనున్నది ఈ యొక్క కార్యక్రమానికి దాదాపుగా రెండు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఏ విధమైన ఏర్పాటు చేయాలి అనే విషయంపై మంగళవారం రోజున సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అధ్యక్షతన జానపాడు దర్గాలో జెపిఎస్ ఫంక్షన్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల వారు పంచాయతీరాజ్ విద్యుత్ శాఖ ఆర్ అండ్ బి పోలీసు హెల్త్ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ ఆర్టీసీ మొదలగు శాఖల అధికారులతో వారు వారు చేయబోయే కార్యక్రమాలను అడిగి తెలుసుకుని వాటికి కొన్ని సూచనలు చేశారు. గతంలో కంటే మెరుగుగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వాటర్ సౌకర్యం టాయిలెట్స్ స్నానాల గదులు పలుచోట ఏర్పాటు చేసి సూచిక బోర్డులు తయారుచేసి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎంపీటీసీ విజయ వెంకటి మాట్లాడుతూ దర్గా నుండి రెండు కోట్ల ఆదాయం వస్తున్న వక్స్ బోర్డు వారు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని విమర్శించారు. ఎంపీపీ భూక్య గోపాల్ మాట్లాడుతూ నీటి కొరత ఎక్కువగా ఉన్నందున మంచినీటి కొరత లేకుండా చూడాలని రోడ్డు ఇరువైపులా చెట్లను తొలగించి గుంతలు పూడ్చాలని మిషన్ భగీరథ నీటి సప్లై కోసం కరెంటు కొత్త లేకుండా చూడాలని కృష్ణానది వద్ద స్నానాలకు వెళ్లే భక్తులకు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు పెట్టి పోలీసులు బందోబస్తుంచాలని సఫాయి కార్మికులకు జీతాలు తక్షణమే చెల్లించాలని విన్నవించారు. మహాలక్ష్మి పథకం ద్వారా స్త్రీలు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున బస్సులలో ఇబ్బందులు కలగకుండా చూడాలని దుర్గా వయా గరిడేపల్లి దర్గా వయ మఠంపల్లి బస్సులు నడిపించాలని కోరారు పాలకవీడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ దర్గా దగ్గర ప్రస్తుత పనుల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 13 లక్షల రూపాయలు శాంక్షన్ చేశారని మూడు లక్షలు బోర్వెల్ లకు ఐదు లక్షల షెడ్లకు మరో ఐదు లక్షలు ఇతర కార్యక్రమాలకు ఉపయోగించాలని సూచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోరి, ఎంపీటీసీలు వెంకటి నిమా నాయక్, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి డీఎస్పీ ప్రసాద్, పెన్నా సిమెంట్ నుండి ప్రకాష్, డీసీఎల్ నుంచి అధికారులు డిఎంహెచ్ఓ కోటాచలం, విద్యుత్ అడిషనల్ డీఈ సక్రు నాయక్, ఏఈ నరసింహ నాయక్, సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ లింగయ్య, వక్స్ బోర్డు ఇన్స్పెక్టర్ మహమూద్ అలీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కి ఆహ్వాన పత్రిక అందజేత

**- ఈ నెల 14న శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవం**
**- అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్**

రామన్నపేట, జనవరి 09(తీన్మార్ న్యూస్): రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవిరంగనాయక స్వామి వారి కళ్యాణం మహోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను హాజరు కావాలని స్థానిక సర్పంచ్ గోదాసు శిరీషపృద్విరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్ లు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి స్వామివారి కళ్యాణం మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. శ్రీ చెన్నకేశ్వర దేవస్థానంలో డిసెంబర్ 17నుంచి జనవరి 14వరకు స్వామివారి మార్గలి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. స్వామి వారి కళ్యాణం జనవరి 14 ఉదయం 10:30 గంటల నుంచి నిర్వహించబడుతుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపాకు పాత్రులు కాగలరాణి కోరారు. ఆహ్వాన పత్రిక అందించిన వారిలో ఎంపిటిసి ఎండి రేహాన్, గొలుసుల ప్రసాద్, ఎండి అక్రం, మోటే రమేశ్, తదితరులు పాల్గొన్నారు.






## విద్యాభివృద్ధికి ఫాతిమా షేక్ కృషి

**సామాజిక సంఘసంస్కర్త ఫాతిమా షేక్**
**మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**




మహబూబాబాద్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): చదువుతోనే సమ సమాజ నిర్మాణం ఏర్పాటవుతుందని, మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన ఫాతిమా షేక్ గొప్ప సామాజిక సంఘసంస్కర్త అని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 193వ జయంతి సందర్భంగా మంగళవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫాతిమా షేక్ చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఆల్ అన్సార్ యూత్ మరియు మా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని ఫాతిమా షేక్ చిత్ర పటానికి పూలమాల వేసి ప్రసంగించారు. ప్రాచీన కాలంలో విద్య సామాన్యులకు అందని ద్రాక్షగా ఉండేదని అలాంటి తరుణంలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే దంపతులతో కలిసి సమాజంలో ఎదురయ్యే అసమానతలను రూపుమాపుతూ మహిళా అభ్యున్నతికి ఫాతిమా షేక్ కృషి చేశారని తస్లీమా అన్నారు. సాంఘిక దురాచారాలపై అలుపెరుగని పోరాటం చేసి మహిళ విద్యాభివృద్ధికి ఫాతిమా షేక్ కృషి చేశారని ఆమె సేవలను తస్లీమా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మహిళలు, ఆల్ అన్సార్ యూత్ మరియు మా అసోసియేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## పల్లగుట్టలో అయోధ్య
### అక్షింతల పంపిణీ



ఆలేరు, జనవరి 09(తీన్మార్ న్యూస్): అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం మంగళవారం మండల వ్యాప్తంగా గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీలు, శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళ హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పెద్దపీట వేసిన
### కాంగ్రెస్ ప్రభుత్వం



**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

ఆలేరు, జనవరి 09(తీన్మార్ న్యూస్): మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 64చెక్కులను లబ్ధిదారులకు అందించారు. మిగిలిన లబ్ధిదారులకు తొందరలోనే అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి వల్ల బాల్యవివాహాలు తగ్గాయని అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన నెల రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్ రావు, సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి,వంగాల శ్రీశైలం, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ
### చేసిన జిల్లా అదనపు కలెక్టర్



ములుగు, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టిక, రికార్డ్స్, స్టోర్ రూమ్, ఆశ వర్కర్స్ డ్యూటీ చార్ట్ పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్స్ తో అదనపు కలెక్టర్ మాట్లాడారు. మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కార్డ్ ఎలా ఉపయోగించాలి అనే విషయంపై ఆశ కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన 4వ బెటాలియన్ సిబ్బంది



మామునూర్, జనవరి 09 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ "ఇ" కంపెనీ అన్యువల్ రిఫ్రెషర్ కోర్సులో భాగంగా నాలుగో బెటాలియన్ కమాండెంట్ డి శివ ప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం పున్నెల్ క్రాస్ రోడ్ దగ్గర ఉన్న కనకదుర్గ వృద్ధాప్య ఆశ్రమమును నాలుగో బెటాలియన్" ఇ" కంపెనీ సిబ్బంది సందర్శించి వృద్ధులకు నిత్యవసర వస్తువులు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి గారు పాల్గొని వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు వృద్ధాశ్రమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు మనోజ్, మహేష్, సురేష్ మరియు ఇ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ





నకిరేకల్ ప్రతినిధి, జనవరి 09(తీన్మార్ న్యూస్): రిషారియా ఫౌండేషన్ డైరెక్టర్ మేడి ప్రియదర్శిని జన్మదిన సందర్బంగా దుప్పట్లు పంపిణి చేశారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఈ విపరీత వాతావరణానికి హైదరాబాద్ మహా నగరంలో నిరాశ్రయులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రహదారులపై రాత్రి పూట నిద్రించే ఈ అభాగ్యులను చలి తీవ్రత వేధిస్తోంది. ఇలాంటి పేదలను ఆదుకునేందుకు రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని నియోజకవర్గ పరిధిలో ఆరు మండలాల్లో తిరుగుతూ దుప్పట్లు పంపిణి చేశారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఈ విపరీత వాతావరణానికి నియోజకవర్గ పరిధిలో వున్నా నిరాశ్రయులు చాలా ఇబ్బందిపడుతున్నారు. రాత్రి పూట నగరమంతా తిరిగి రోడ్ల మీద, బస్సు స్టాండ్ లో లపై పడుకున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంచింది. వివిధ ఆస్పత్రుల వద్ద, దేవాలయాల దగ్గర రాత్రి పూట నిద్రిస్తున్న పేదలకు దుప్పట్లు కప్పి వెచ్చదనం కలిగించిందిమా సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ చేస్తున్నామని, గతేడాది ఇలాగే అందించామని, ప్రస్తుతం నగరంలో చలి తీవ్రత బాగా పెరిగింది. ఈ సందర్భంగా రాత్రి పూట నగరం నలుమూలలా తిరుగుతూ పేదలకు దుప్పట్ల పంపిణీ చేస్తున్నామన్నారు. వాళ్ల ముఖాల్లోని ఆనందం వెలలేనిదిగా మనం సైతం భావిస్తోంది అన్నారు.

# స్టడీ మెటీరియల్స్ ను పంపిణి చేసిన మర్రి నిరంజన్ రెడ్డి

**– సొంత ఖర్చులతో ఉచితంగా స్టడీ మెటీరియల్**

**– ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అండగా ఉంటానని హామి**

ఇబ్రహీంపట్నం, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ఎంఎన్ఆర్ యువసేన ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేశారు. అందులో భాగంగా మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండల పరిధిలోని గున్గల్ మోడల్ స్కూల్, యాచారం హై స్కూల్, నంది వనపర్తి, మేడిపల్లి, కొత్తపల్లి, చింతపట్ల, చిన్నతుండ్ల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి 10/10 సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బృందం మర్రి నిరంజన్ రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు. అందరు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దేంది రాంరెడ్డి,






రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, వెంకట్ రెడ్డి, పాశం జయప్రకాష్, బుచ్చయ్య, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కోమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎదుల్ల జంగారెడ్డి, కౌన్సిలర్ ఉదయపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎం ఎన్ ఆర్ యువసేన ప్రసిడెంట్ టేకుల కమలాకర్ రెడ్డి, ఎం ఎన్ ఆర్ యువసేన నాయకులు మహేష్ గౌడ్, తిరుమల రెడ్డి, బూర శివ గౌడ్, ధనరాజ్, నాని రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఎల్ కంపెనీ విస్తరణ చేపట్టొద్దు

**– చిట్యాల తహశీల్దార్ కి వినతి పత్రం**

**– అందజేసిన సామాజిక కార్యకర్తలు మరియు యువకులు**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 09(తీన్మార్ న్యూస్): జిల్లాలోని చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామంలో ఎంపీఎల్ కంపెనీ విస్తరణకు నోటిఫికేషన్ విడుదల చేసి ప్రజాభిప్రాయ సేకరణ ఈ నెల 19న చేయనున్నారు. ఆ కంపెనీ వల్ల చుట్టూ పక్కల గ్రామాల ప్రజలకి ఇబ్బందులు కలుగుతున్నాయి కావున ఆ ప్రజాభిప్రాయ సేకరణ అపేసి విస్తరణ చేయకుండా ఆపివేయాలని సామాజిక కార్యకర్తలు మరియు



వెలిమినేడు గ్రామానికి చెందిన యువకులు చిట్యాల మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. పోలగోని విజయ్ ప్రసాద్, దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, అంతటి సురేష్, సురుగూరు శివకుమార్ రెడ్డి కోరారు. కంపెనీ విస్తరణను ఆపాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి, చిట్యాల ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. కంపెనీల వల్ల వెలిమినేడు ఊరు ఆగమైతుందని, వెంటనే కాలుష్య కంపెనీలను తరిమికొట్టాలన్నారు. దీని పై స్పందించిన అధికారులు త్వరలోనే ప్రజాభిప్రాయ సేకరణ పై నిర్ణయం తీసుకుంటామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బు శంకర్, కొంపల్లి అభిలాష్ పాల్గొన్నారు.

# వత్తిడి నివారణకు వనభోజనాలు

**– టిఎస్ ఆర్టీసీ నల్లగొండ రీజనల్ మేనేజర్ శ్రీదేవి**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 09(తీన్మార్ న్యూస్): నిత్యం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఎంతో శారీరక మానసిక వత్తిడికి గురవుతున్నారని, ఆ వత్తిడిని నివారించడానికి ఇలాంటి వనభోజనాలు, క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని నల్లగొండ రీజనల్ మేనేజర్ ఎస్.శ్రీదేవి అన్నారు. మంగళవారం ఆమె యాదగిరిగుట్ట డిపో పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులతో కలిసి వనభోజనాలు, క్రీడల కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులను, కార్మికులను ఉత్తజపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు అందరి ఉద్యోగుల కంటే ఎక్కువగా వత్తిడికి గురవుతారని ఆమె అన్నారు. ఇలాంటి వనభోజనాలు, క్రీడలు, వారికి ఉపశమనం కల్గిస్తాయని ఆమె అన్నారు. యాదగిరిగుట్ట డిపో పరిధిలో ఉన్న కార్మికులు, ఉద్యగులతో కలిసి ఆమె వనభోజనాలు









చేసారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ ఎం.హుస్సేన్, ఎంఎఫ్, ఏడీసీ, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాల హక్కులను లాగేసుకుంటుంది

**– విద్యపై కేంద్రం పూర్తి నియంత్రణ కోసం ప్రయత్నిస్తోంది**

**– జనవరి 12న ఛలో పార్లమెంట్**

**– నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి**

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం**

కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 09(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అందరికీ విద్య, అందరికీ ఉపాధి కల్పించాలని కోరుతూ మరో 15 లౌకిక విద్యార్థి సంఘాలతో కలిసి జనవరి 12న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ భాద్యులు తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 12 ఛలో పార్లమెంట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం విద్యార్థులతో మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో ఆశయాలు, ఆదర్శాలు వినడానికి బాగుంటాయనీ, కానీ మన దేశ విద్యా వ్యవస్థలో దీని అమలు అంత తేలిక కాదన్నారు. పరీక్షా విధానం, బోధన పద్ధతులు, సిలబస్ గురించి ఈ పాలసీలో అనేక అంశాలు చెప్పారనీ, అంతర్జాతీయ స్థాయి విద్య, భారతీయ విలువలు అంటూ గొప్పలు చెప్పిన ఈ విద్యా విధానం. పరీక్షలు, సిలబస్, కోర్సు నిబంధనలు సులభతరం చేస్తామని చెబుతోందనీ, అయితే, కోర్సు నిబంధనలు సులభతరం చేసినంతగా, పరీక్షలను సులభతరం చేస్తే, మార్కులు వేసే వారు చేసే దుర్వినియోగాలను అరికట్టడం ఎలానో ఈ పాలసీ చర్చించలేదన్నారు. ఒకప్పుడు కేంద్రానికి సంబంధం లేని, రాష్ట్రాల బాధ్యతగా ఉన్న విద్యను ఇందిరా గాంధీ రాష్ట్రం-కేంద్రం ఉమ్మడి వ్యవహారంగా మార్చారనీ, ఇప్పుడు మోదీ




పూర్తిగా కేంద్రం చేతుల్లో ఉంచేలా కొత్త పాలసీ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ విలువలు సోషలిజం, సెక్యులరిజం అనే భావాలకు ఈ పాలసీ తూట్లు పొడుస్తోందనీ అన్నారు. కానీ విద్యలో నాణ్యత – ప్రమాణాలు పెంచడం, అంతర్గత పరీక్షల్లో పారదర్శకత పెంచడం, విద్యా వ్యాపారీకరణను తగ్గించడం వంటి అత్యంత ముఖ్యమైన అంశాల గూర్చి ఈ పాలసీ ఎక్కడా చర్చించలేదనీ, అన్నిటికీ మించి డ్రాపౌట్ అయిన వారిని బడిలోకి తేవడం, ఆ విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పేలా, తీర్చిదిద్దేలా చూడడం గూర్చి కనీస చర్చ చేయలేదన్నారు. విద్యలో రాష్ట్రాల హక్కులను లాగేసుకుని కేంద్రం విద్యారంగంపై పూర్తి నియంత్రణ కోసం ప్రయత్నిస్తోందనీ, తమ హిందూత్వ భావాజాల వ్యాప్తికి ప్రయత్నిస్తూనే ప్రభుత్వ విద్యను కార్పోరేట్ శక్తులకు అప్పగించే కుట్ర చేస్తోందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అందరికీ ఉచిత విద్య, అందరికీ ఉపాధి కల్పించాలని భారత దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు రామ్ చరణ్, నాయకులు చరణ్, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరం అయ్యప్ప గుట్టపై ఘనంగా మహా పడిపూజ

**– భక్తులకి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**

రామన్నపేట, జనవరి 09(తీన్మార్ న్యూస్): మండలలోని ఇంద్రపాలనగరం అయ్యప్ప స్వామి దేవాలయంలో చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ మరియు తెలంగాణ ఉద్యమ నాయకులు గోధుమగడ్డ పద్మ జలంధర్ రెడ్డి దంపతులు భక్తులకు గత 22 సంవత్సరాలుగా అన్నదాన మరియు మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.






అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వాములకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్క భక్తునికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, స్వాములు పావురాల కృష్ణ, గురుస్వామి, రుద్రల గోపాల గురుస్వామి, కృష్ణమూర్తి గురుస్వామి, తదితర అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాచేసి అక్రమంగా షెడ్డులు నిర్మించుకున్న నిర్మాణాలను కూల్చివేయాలి

**– పిఓటి కింద కేసు నమోదు చేసి సీజ్ చేసిన 5 ఎకరాల 15 గుంటల ప్రభుత్వ భూమి**

**– పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బిఎస్పి, కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్**

ఇబ్రహీంపట్నం, జనవరి 09(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామ పరిధిలో గల సర్వేనెంబర్ 195 లో ప్రభుత్వ భూమి 5 ఎకరాల 15 గుంటలు కలదు. ఈ యొక్క భూమిని గత రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని పి.ఓ.టి కింద కేసు నమోదు చేసి గేటును సిజ్ చేసారు. అయినా పట్టించుకోకుండా సదరు బిఆర్ఎస్


BAHUJAN SAMAJ PARTY
IBRAHIMPATNAM CONSTITUENCY
GYARA MALLESH

నాయకులు, భూకబ్జాదారులు లెక్కల విట్టల్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి సీజ్ చేసిన ప్రభుత్వ భూమి గేటును పగలగొట్టి అందులో వరి పంట వేయిస్తూ అనుభవిస్తున్నారు అని, అట్టి భూమి విలువ దాదాపు 100 కోట్లు కాబట్టి భూకబ్జాదారులైన లెక్కల విఠల్ రెడ్డి ఆ భూమిని ఎలాగైనా దక్కించుకోవాలని నేపథ్యంతో అధికారులను లెక్కచేయకుండా అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా అందులోకి అక్రమంగా ప్రవేశించి అనుభవిస్తున్న అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అక్రమంగా నిర్మించుకున్న షెడ్డును కూల్చివేసి గౌరెల్లి గ్రామ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బిఎస్పి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడిషన్



కలెక్టర్ కి, డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి కి, ల్యాండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లను కలిసి మంగళవారం రోజు పిర్యాదులు చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రభుత్వ భూమి లో అక్రమ కట్టడాలు నిర్మాణం చేసిన వారి నుండి ప్రభుత్వ భూమిని కాపాడి, సూచిక బోర్డుని ఏర్పాటు చేసి, కబ్జాధారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లాద్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, బంటి, రాంబాబు గౌరెల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు చెంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి, తధితరులు పాల్గొన్నారు.

# అడుగేస్తే.. ఆక్రమణే

పిఠాపురం, సామర్లకోట: పురపాలక సంఘాల్లోని ప్రభుత్వ స్థలాలపై కొందరు అక్రమార్కులు కన్నేసి పాగా వేస్తున్నారు. పెద్దల సహకారంతో దర్జాగా కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు అనువైన స్థలాలను పురపాలక అధికారులు గుర్తించి సంబంధిత శాఖకు బదలాయిస్తారు. అలాంటి స్థలాలు, చెరువు గట్లను అక్రమార్కులు ఆక్రమిస్తున్నారు. అందులో శాశ్వత భవనాలు నిర్మిస్తున్నారు. వీటికి అనుమతి లేకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అదే గూడు లేని పేదలు ప్రభుత్వ స్థలంలో చిన్న పాక వేసుకుంటే అధికారులు వెంటనే పీకిపారేస్తారు. పట్టణాల్లో పెరుగుతున్న భూ ఆక్రమణలు, అధికారుల తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోం ది. సామర్లకోట పట్టణంలో పురపాలక సంఘ ఖాళీ స్థలాలు, బహిరంగ మరుగుదొడ్ల స్థలాన్ని, చెరువు గట్లను ఆక్రమించి భవనాలు నిర్మించారు. ఈ పట్టణ నడిబొడ్డున ఉన్న నీలమ్మ చెరువు నీటిని పూర్వం తాగునీటికి వినియోగించేవారు. ఈ చెరువు గట్టుపై నడక దారి, పచ్చదనంతో ఉద్యానంగా అభివృద్ధికి రూ.లక్షల్లో నిధులు వెచ్చించినా, ఆ దిశగా ప్రగతికి నోచుకోలేదు. అక్రమార్కుల చర్యలతో రోజరోజుకు చెరువు గర్భం మూసుకుపోతోంది. గట్టు ఆక్రమణకు గురవుతోంది. ఇక్కడ గట్టు చుట్టూ లయన్స్‌క్లబ్, వివేకానంద, సొసైటీ, పాఠశాల భవనాలు నిర్మించారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రైతు భవనం, కల్యాణ మండపం నిర్మించారు. పెద్దాపురం పాత బస్టాండు సమీపంలోని చెరువు ఆక్రమణకు గురైంది. దీని పక్కన ఉంటున్న వ్యక్తి తన స్థలంతో పాటు చెరువును ఆనుకుని ఉన్న సుమారు వెయ్యి గజాల స్థలాన్ని ఆక్రమించి చుట్టూ ప్రహరీ నిర్మించాడు.

# ఇంజ మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

**– తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



రాజాపేట, జనవరి 09(తీన్మార్ న్యూస్): దళిత రత్న అవార్డు గ్రహీత, ఐ ఎన్ టి యు సి,-327 బోనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఇంజ మహేష్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు, బిర్లా ఐలయ్య ఆయన నివాసంలో శాలువతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇంజ మహేష్, ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు, సగ్గు లక్ష్మణ్, బూడిద మధు, మంద భాను, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

**- కోర్టు భవనాలు నిర్మాణం పై చర్చ**

**- చర్చలో పలురకాల అంశాలు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 09(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజును కలిసారు. ఈ సందర్భంగా కోర్టు భవనాల నిర్మాణము మరియు పెండింగ్ అంశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు జిల్లా కలెక్టరును యాదగిరిగుట్టలో నూతనంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయటానికి తాత్కాలికంగా ప్రస్తుత నిర్వహణకు బిసి సంక్షేమ వసతి గృహాన్ని గుర్తించటమైనదని, అట్టి భవన సముదాయము కేటాయింపు మరియు శాశ్వత నిర్మాణానికై 5 ఎకరాల స్థలము కేటాయింపు చేయాలని కోరగా దానికి సానుకూలంగా జిల్లా కలెక్టర్ స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిదంగా జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణానికై రాయగిరిలో ప్రభుత్వం ఇచ్చిన 10 ఎకరాల



భూమిలో రాళ్లు అదేవిదంగా ముళ్ళ పొదలను తొలిగించి రెండు మూడు రోజులలో సరిహద్దులు నక్షా ప్రకారం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత జిల్లా కోర్టు ఆవరణలో సుందరీకరణకు సంబంధించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కలెక్టరును కోరగా దానికి జిల్లా కలక్టర్ స్పందించి జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తి సహకారం అందచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య పాల్గొన్నారు.

# నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 09(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా కేంద్రంలోని సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, భారత ప్రభుత్వం నల్గొండ ఆధ్వర్యంలో "మై భారత్– "వికసిత్ భారత్ –2047" అనే అంశంపై కళాశాల విధ్యార్థులకు వక్తృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. విజేతలుగా ముగ్గురిని ఎంపిక చేశారు. వీరిలో ప్రథమ బహుమతి విజేతగా అఫ్రాన్ అఫ్రిద్ నిలిచారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో అఫ్రాన్ అఫ్రిద్ పాల్గొంటారని నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్



తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేస్తామని, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని ఆయన తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి ఒకరు చొప్పున మెత్తం 33 విద్యార్థులు, యువకులు పోటీలలో పాల్గొంటారని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందిన వారికి లక్ష రూపాయలు, రెండవ స్థానంలో ఉన్న వారికి యాభై వేల రూపాయలు, మూడవ స్థానంలో ఉన్న ఇద్దరికీ ఒక్కొక్కరికి ఇరవై ఐదు వేల రూపాయల చొప్పున నగదు బహుమతి లభిస్తుందని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో వక్తృత్వ పోటీలలో ద్వితీయ బహుమతిని సైదా సమీహ, తృతీయ బహుమతిని స్నేహాభాను లు గెలుచుకున్నారు. కన్సోలేషన్ బహుమతిని కుమారి శివాణి కైవసం చేసుకున్నారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ నాయక్, కరుణ్, అంబేద్కర్, ఆంజనేయులు, మురళి, భవాని, భార్గవి, సంపత్, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్**

కాజీపేట, జనవరి 09 (తీన్మార్ న్యూస్): కాజీపేటలో రైల్వే ఎంప్లాయిస్ సంగ్ ఆధ్వర్యంలో ఓ పి ఎస్ ను వెంటనే అమలు చేయాలని కాజీపేట రైల్వే స్టేషన్ ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంఘీభావం తెలియజేశారు. దీక్షలో కూర్చున్న కార్మికులందరికీ పూలమాలలు వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.కాజీపేట రైల్వే జంక్షన్ ముందు మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రైల్వే కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ ఓల్డ్ పెన్షన్ స్కీం విధానాన్ని వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం పై రైల్వే కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలియజేస్తూ రైల్వే కార్మికులు వృత్తిలో ఉన్నప్పుడు, పదవీ విరమణ అనంతరం కూడా మనశ్శాంతి లేకుండా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్నదని, రైల్వే కార్మికుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేస్తున్నదని, జాతీయస్థాయిలో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ విధానాలను ప్రవేశపెడితే నేడు బిజెపి మోడీ ప్రభుత్వం వ్యాపార దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం ఆస్తులను, సంస్థలను ప్రైవేటు పరం చేయుటకు కుయుక్తులు పన్నుతూ ప్రజల కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు ఇది మంచిది కాదని కొత్త విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న మూడు నెలల్లో మరో మారు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నదని తప్పకుండా రైల్వే కార్మికుల సమస్యల పట్ల ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు జరిగే విధంగా



నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని కార్మికులకు భరోసా ఇచ్చారు. సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయిస్ సంగ్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొత్త మురళీకృష్ణ, కేంద్ర కమిటీ సభ్యులు చింత మురళి, సాదినేని వెంకట్ నారాయణ, ఐ ఎన్ టి యు సి జిల్లా జనరల్ సెక్రెటరీ, లోకో రన్నింగ్ బ్రాంచ్ వర్కింగ్ చైర్మన్ పాక రాజ్ కుమార్, అభిలాష్, ముస్తాక్ హుస్సేన్, బలివేందర్ సింగ్, లక్ష్మీనారాయణ, రాజలింగం మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్, స్థానిక కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు రావుల సదానందం, గోల్కొండ రాంబాబు, అశోక్ నాయకులు సిరి లారెన్స్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలిపిన ఉపాధిహామీ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటి

ములుగు, జనవరి 09 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటి సమావేశమై గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న రెండు నెలల జీతాలు ఇప్పించినందుకు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్కకి 12,841 మంది ఉద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా పని



చేస్తున్న 12841 మందిని రెగ్యులరైజ్ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రెగ్యులర్ చేయడానికి శీతాకాల సమావేశం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఉపాధి హామీ లో గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపుతారని ఆశతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పుకుంటూ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు మాలోతురాజు, జేఏసీ చైర్మన్ ఎన్ సునీత వైస్ చైర్మన్ కిషోర్, ప్రసూన అంకుస్, చరణ్ మరియు ప్రధాన కార్యదర్శి రామయ్య అనిల్ , సురేష్ కోశాధికారి సదయ్య ,గణేష్ సతీష్ మరియు ఇతర సభ్యులు హాజరైనారు.

# నూతన శోభ సంతరించుకోనున్న తాలిపేరు ప్రాజెక్టు

చర్ల :చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టు రంగుల కల ఎట్టకేలకు నెరవేరనుంది. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం సుదీర్ఘకాలం తర్వాత పదిహేడేళ్లకు మళ్లీ ఈ ప్రాజెక్టు నూతన రంగుల శోభతో అలరించనుంది. ఎట్టకేలకు ఇందుకోసం రూ. 1.50 నిధులు మంజూరయ్యాయి. ప్రాజెక్టుకు ప్రతి అయిదేళ్లకోసారి రంగులు వేయాల్సి ఉన్నా.. కొన్నేళ్లుగా నిధుల లేమితో ఆ ఊసే లేకుండా పోయింది. ఫలితంగా ప్రాజెక్టు కళా విహీనంగా మారింది. దీంతో పాటు విలువైన వస్తువులు దెబ్బతింటున్నాయి. ప్రధానంగా హయస్టు వంతెనకు రంగులు వేయకపోవడంతో సామాగ్రి తుప్పు పట్టే స్థితికి చేరింది. ఈ వంతెన అంతా ఇనుముతో కూడుకోవడంతో అది తుప్పుపట్టి నాణ్యత కోల్పోయే పరిస్థితి నెలకొంది. దీనిపై 'ఈనాడు' వరుస కథనాలనూ ప్రచురించింది. 17ఏళ్లగా రంగులు వేయకపోవడంతో రైతుల వరప్రదాయినికి భవిష్యత్తులో జరగనున్న నష్టంపై విశ్లేషనాత్మక కథనాలూ ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు ప్రభుత్వం రంగులకు నిధులు మంజూరు చేసింది. తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం తర్వాత 2006లో చివరిసారిగా రంగులు వేశారు. ప్రాజెక్టుకు రంగుల ఆవశ్యకతపై అధికారులు ఎన్నోసార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఏళ్లతరబడి నిధుల మంజూరుకు నోచుకోలేదు. డ్యామ్ సేఫ్టీ సెల్ అధికారులు తమ పరిశీలనలో ఈ ప్రాజెక్టుకు రంగులు వేయాలని అధికారులకు సూచనలు చేశారు. రంగులు వేయకుంటే దాని రక్షణపై తీవ్ర ప్రభావం ఉంటుందని హెచ్చరికలు చేశారు. దీంతో ప్రాజెక్టు అధికారులు ఆ



నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఇంకా జాప్యం చేస్తే ప్రాజెక్టులో ముఖ్యమైన ఇనుప సామాగ్రి నాణ్యత కోల్పోయి ప్రాజెక్టు రక్షణపై ప్రభావం తప్పదని నివేదికలో పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వం ప్రాజెక్టుకు రంగులు వేసేందుకు రూ. 1.50 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో హయస్టు వంతెనతో పాటు గేట్లు, కింద వంతెనకు సైతం పూర్తిస్థాయిలో రంగులు వేయనున్నారు. ఈ పనులకు సంబంధించి ఇప్పటికే టెంగర్ ప్రక్రియ పూర్తిచేసిన అధికారులు అగ్రిమెంట్‌ను సైతం పూర్తిచేశారు. వచ్చే ఏడాది మార్చి నెలలో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. అనంతరం రెండు నెలలల్లో పనులు పూర్తి చేయనున్నారు. ఎట్టకేలకు ప్రాజెక్టు కొత్త కళను సంతరించుకోనుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అసంపూర్తిగా పల్లె దవాఖానా నిర్మాణం



సత్తుపల్లి :మారుతున్న జీవనశైలితో గ్రామాల్లో మధుమేహం, రక్తపోటు బాధితుల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు మూత్రపిండాలు, గుండె, క్యా న్సర్ వంటి ప్రమాదకర జబ్బులు వెలుగుచూస్తున్నాయి. ప్రాథమిక దశలో ఈ వ్యాధులను గుర్తించి తగిన మందులు వాడకపోవడంతో ప్రాణాల మీదకు వస్తున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామీణ వైద్యాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం 'పల్లె దవాఖానాలు' ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ఎంఎఫ్ పథకం కింద జిల్లాలో 75 పల్లె దవాఖానాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఏడాది దాటుతున్నా పనులు సగమే పూర్తయ్యాయి. కొన్నిచోట్ల స్థలం లేక పనులు మొదలుకాలేదు. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం వీటి నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు వైద్యులను నియమించాలని గ్రామీణులు కోరుతున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కిష్టారం, ముద్దునూరు, బిల్లుపాడు, పుల్లయ్యబంజర్, లంకపల్లి, టేకులపల్లి, లింగగూడెం, భవన్న పాలెం, కందుకూరు, కుంచపర్తి, వెంకటాపురం గ్రామాల్లో ఆస్పత్రులు న్నాయి. నిర్మాణాలు పూర్తయి బిల్లులు చెల్లించడంతో పనులు చేపట్టిన గుత్తేదారు వైద్యశాఖకు అప్పగించగా ఈ పదకొండు ఆస్పత్రుల్లో వైద్యసేవ లు ప్రారంభించారు. ఒక్కో దవాఖానాలో వైద్యుడు, పీహెచ్ ఎన్, ఇద్దరు సిబ్బంది సేవలు అందిస్తున్నారు. మరో 22 భవనాలు పూర్తయినా ఆఖరి బిల్లులు చెల్లింపుకాకపోవడంతో వైద్యశాఖకు అప్పగించలేదు. ఇక వివిధ దశల్లో 36 భవన నిర్మాణాలు ఉన్నాయి. మధిర మండలం బనిగండ్లపాడు, మర్లపాడు, కొణిజర్ల మండలం తీగల బంజర, చిన్నగోపతి, పెద్దగోపతి, రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామాల్లో స్థలం గుర్తించకపోవడంతో పనులే ప్రారంభించలేదు. ఏడాది కిందట నిధులు మంజూరైనా భవన నిర్మాణాలపై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సకాలంలో బిల్లుల చెల్లిస్తే నిర్మాణాలు పూర్తయ్యేవని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే మిగిలిన పల్లె దవాఖానాల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి.

# గ్రామాల్లో నకిలీ సేంద్రియ ఎరువుల విక్రయాలు

జగిత్యాల :జిల్లాలో ఈ యాసంగిలో సాగునీటి లభ్యతతో సాధారణం కన్నా అధికంగా పంటలను సాగుచేస్తున్నారు. ఇప్పటికే పలు ఆరుతడి పంటలను విత్తుకోగా వరినార్లు పోస్తున్నారు. ఇదే అదనుగా మోసగాళ్లు నకిలీ ఉత్పాదకాలను రైతులకు అంటగడుతున్నారు. చాలా గ్రామాల్లో కంపెనీల ప్రతినిధులు రైతుల నుంచి అడ్వాన్సులు తీసుకుని గుట్టుగా సేంద్రియ ఎరువుల బస్తాలను సరఫరా చేస్తున్నారు. సేంద్రియ ఎరువులు, మిశ్రమ, ఎరువులు, గంటగోళీలు, జింకుసల్ఫేట్, వర్మివాష్, వర్మికంపోస్టు, బయో ఫర్టిలైజర్స్, పోషక మందుల పేరిట పెద్దఎత్తున నకిలీ, మోసపూరిత ఉత్పత్తులను రైతులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పోషకాలు తదితర ఎలాంటి పంట ఉత్పాదకమైనా సదరు కంపెనీ స్థానిక ఏవో ద్వారా విక్రయ లైసెన్సును తీసుకోవాలి. నిర్దేశిత దుకాణంలోనే రైతులకు విక్రయించాలి. దుకాణాల్లో ఉత్పత్తుల నిల్వలు, ధరలను దుకాణం ఎదుట బోర్డుపై రాయాలి. ఏ ఉత్పాదకమయినా గ్రామాల్లో అడ్వాన్సులు తీసుకుని రైతులకు నేరుగా అమ్మకూడదు. కానీ మోసపూరిత కంపెనీల పేరిట ఉత్పత్తులను రైతులకు నేరుగా అంటగడుతున్నారు. తమకు పన్నులు తగ్గినందున ధర తగ్గించి ఇస్తామని నమ్మబలికి రైతుల నుంచి అడ్వాన్సు తీసుకుని రాత్రికిరాత్రే ఉత్పాదకాలను వాహనాల్లో రైతుల ఇళ్లవద్దకు చేరుస్తున్నారు. పేరిట పెద్దఎత్తున నకిలీ, మోసపూరిత ఉత్పత్తులను రైతులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పోషకాలు తదితర ఎలాంటి పంటవీటిని వాడితే పంటలకు ఎలాంటి ఉపయోగం లేకపోగా ప్రశ్నిద్దామంటే స్థానికంగా విక్రయదారుగానీ, దుకాణంగానీ ఉండనందున రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పోషకాలు తదితర ఎలాంటి పంట ఉత్పాదకమైనా సదరు కంపెనీ స్థానిక ఏవో ద్వారా విక్రయ



లైసెన్సును తీసుకోవాలి. నిర్దేశిత దుకాణంలోనే రైతులకు విక్రయించాలి. దుకాణాల్లో ఉత్పత్తుల నిల్వలు, వ్యవసాయశాఖ అనుమతిగల దుకాణం లేనందున సదరు ఎరువులు, పోషకాల శాంపిళ్లను తీసి పరీక్షకు పంపలేకపోతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. పోషకాల పేరిట ఇస్తున్న సంచుల్లో చెక్కపొట్టు, పూడిక మట్టి, రసాయనాలను కలిపి రైతులకు అంటగడుతుంటారు. వీటిని వాడినపుడు పొలాల్లోని నీరు రంగుమారటం తప్పితే ఎలాంటి ఫలితం ఉండదు. రైతుబంధు కమిటీలు, రైతుసంఘాలు, ఏఈవోలు, అభ్యుదయ రైతులను అప్రమత్తం చేసి నకిలీల అమ్మకాలను అరికట్టాలి. రాష్ట్రప్రభుత్వం పేర్కొంటున్నట్లు నకిలీ ఉత్పత్తులను అమ్మినవారిపై పీడీ చట్టాన్ని ప్రయోగించాలి. అన్ని పంట ఉత్పాదకాలను వ్యవసాయశాఖ అనుమతిగల దుకాణాల్లోనే బిల్లులపై కొనాలి. గ్రామాల్లో బిల్లులు లేకుండా నేరుగా జీరోగా విక్రయించే వాటిని కొనవద్దు. పల్లెల్లో విక్రయాలపై తగిన సమాచారమిస్తే పట్టుకుని వారిపై పోలీసుల ద్వారా కేసులు నమోదు చేయిస్తాము.

# ఆక్వారంగం.. ఆశాభంగం..!

అమలాపురం:కొంతకాలంగా విదేశాలకు ఎగుమతుల్లేక, గిట్టుబాటు ధరల్లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రైతులకు ప్రభుత్వం తాజాగా మరో ఝలక్ ఇచ్చింది. రొయ్యల చెరువులకు ఇప్పటివరకు అందిస్తున్న విద్యుత్తు రాయితీని ఈ–ఫిష్ సర్వే ఆధారంగా ఎత్తివేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీని ఆధారంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా సగంపైగా ఆక్వా సర్వీసులకు ఫిబ్రవరి నుంచి విద్యుత్తు రాయితీని ఎత్తి వేశారు. తాజా నిర్ణయంతో రైతులు ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. రెండుమూడు నెలలుగా క్షేత్ర స్థాయిలో సచివాలయ మత్స్యశాఖ సహాయకులతో ఈ–ఫిష్ సర్వే నిర్వ హించి, దాని ఆధారంగా విద్యుత్తు రాయితీకి అర్హులైన రైతుల జాబితా రూపొందించి, వారికి మాత్రమే రాయితీ వర్తింపజేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా సర్వే నంబర్ల ఆధారంగా అక్కడ సాగవుతున్న పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆక్వా జోన్‌లో ఉండి, నిబంధనలకు అనుగుణంగా సాగవుతున్న రొయ్యల చెరువులను మాత్రమే సిబ్బంది ఆన్‌లైన్ చేశారు. దీంతో ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతుల ప్రకారం సాగవుతున్న చెరువులకు మాత్రమే రాయితీ వర్తింపచేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా సాగవుతున్న చెరువులకు రాయితీ తొలగించనున్నట్లు తెలుస్తోంది.ఆక్వా చెరువులకు అనుమతులు, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు మత్స్యశాఖ సిబ్బంది పని. నెలకిందట వరకు నిర్వహించిన గ్రామసభల్లో ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చిన సర్వే నంబర్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసినా గెజిట్ ఇప్పటికీ విడుదల చేయలేదు. గతంలో కొందరు అధికారులు ఇష్టారీతిన తప్పుడు సర్వే నంబర్ల ఆధారంగా అనుమతులు మంజూరు చేయగా.. అక్రమంగా అనుమతులు పొందిన రైతులు ఈ–ఫిష్ సర్వేలో అడ్డంగా దొరికిపోయారు. దీంతో రాయితీ కోల్పోయి లబోదిబోమంటు న్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఆక్వా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వర్తింపజేయాలనే ఉద్దేశంతో గతం లోనే పంచాయతీ కార్యాలయాల వద్ద ఆక్వా జోన్ల విస్తీర్ణం, కొన్ని గ్రామాలను ఆక్వా జోన్ల పరిధిలోకి తీసుకొచ్చే విషయమై గ్రామసభలు నిర్వహించారు. దీనికి కూడా నిబంధనలు విధించారు. కొత్త ప్రాంతాన్ని ఆక్వా జోన్‌పరిధిలోకి తీసుకురావాలంటే అక్కడ 60 శాతం వ్యవసాయేతర భూములు కానీ, రొయ్యల చెరువులుగానీ ఉంటేనే వెసులు బాటు ఉంటుంది.ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల వల్ల పెద్దగా ప్రయోజనం చేకూరలేదనే అభిప్రాయం రైతుల నుంచి వ్యక్తమయ్యింది.

### పంట నష్టం అంచనాలకు మీనమేషాలు

# నిత్యం బాధిత రైతుల గగ్గోలు

సూళ్లూరుపేట:బాధకు తక్షణ భరోసా పలకరింపే.. వైకాపా ప్రభుత్వంలో పాలకులతో పాటు అధికారులూ బాధితుల గురించి పట్టించుకోవడం లేదు. తుపానుకు నిండా మునిగిన రైతులతో కనీసం మాట్లాడకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ముగించగా.. తామేమీ తక్కువ కాదని యంత్రాంగం పంట నష్టాన్ని లెక్కించడం లేదు. తమ గురించి పట్టించుకోవాలని నిత్యం రైతులు గగ్గోలు పెడుతున్నా పాలకుల మనసు కరగడం లేదు. మిగ్‌జాం తుపాను ప్రభావంతో జిల్లాలోని సూళ్లూరుపేట, గూడూరు డివిజన్ల పరిధిలోని రైతులు బాగా నష్టపోయారు. వీరిలో తీర ప్రాంతంలోని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల రైతులు సర్వం కోల్పోయారు. నాటిన వరి వరద ప్రవాహంతో పనికి రాకుండా పోయింది. ముఖ్యంగా తడ, సూళ్లూరుపేట మండలాల్లో ఉప్పునీటి ప్రవాహంతో కుళ్లిపోయింది. పొట్టమీద ఉన్న పంట చేతికందలేదు. వాకాడు, చిట్టమూరు, కోట మండలాల్లో అధిక సంఖ్యలో వరినారు మడులు ధ్వంసమయ్యాయి. వీరందరికీ కోలుకోలేని దెబ్బతగిలింది. వరి విత్తనాలు కొనుగోలు, దుక్కులకు, పంట నాటడానికి పెట్టుబడి లేక, రీసర్వేతో బ్యాంకర్ల నుంచి రుణం పొందలేక, ఇంట్లో ఉండిన నగానట్రా తాకట్టు పెట్టి, పంటలను సాగు చేశారు. తీరా మిగ్‌జాం తుపానుతో మరింత నష్టపోయారు. నేటికీ చాలా చోట్ల ఇంకా పొలాలు నీటిలోనే ఉన్నాయి. వరద ఎప్పుడు తగ్గి, రైతులు పంటలు సాగు చేయాలో



తెలియడం లేదు. అధికారగణం పంట నష్టాల వివరాల సేకరణలో తాత్సారం చేస్తోంది. ఇంకా నీటిలోనే పంటలు మునిగి ఉండటంతో నష్టాలను అంచనా వేయలేకపోతున్నామని అధికారులు కుంటిసాకులు చెబుతున్నారు. మిగ్‌జాం తుపాను బీభత్సానికి జిల్లా వ్యాప్తంగా పదివేల హెక్టార్లలో వరి పంట మునిగింది. 2,408 హెక్టార్లలో ఇసుక మేటలు వేశాయి. ఉద్యాన పంటలు 665 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. 618 చెరువులకు గండ్లు పడ్డాయి. జిల్లాలోని 496 గ్రామాల్లో 121 విద్యుత్తు నియంత్రికలు, 2,218 స్తంభాలు దెబ్బతిన్నాయి. ర.భ.శాఖ రోడ్లు 478 కిలోమీటర్లు, పంచాయతీరాజ్ రోడ్లు 132 కిలోమీటర్లు, పురపాలక పరిధిలో 56 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసమయ్యాయి.

# చిత్తూరు ప్రభుత్వాసుపత్రిని ప్రైవేటుపరం చేయొద్దు



చిత్తూరు:చిత్తూరు ప్రభుత్వ ప్రధానాసుపత్రిని ఇప్పటికే అపోలోకు అప్పగించారని, ఇప్పుడు పూర్తిగా ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నించడం దారుణమని. దీన్ని ప్రభుత్వమే కొనసాగించాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. చిత్తూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ 112 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ప్రభుత్వాసుపత్రి ప్రైవేటు వైద్య కళాశాల ఏర్పాటుకు మూడేళ్లకు అపోలోకు ఇచ్చారని, ఆపై రోజుల వ్యవధిలోనే 33 ఏళ్లకు పెంచారన్నారు. ఇలా చేయడం సరికాదన్నారు. ఆస్పత్రి అపోలోకు అప్పగిస్తే పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు వైద్యం అందని ద్రాక్ష అన్నారు. ప్రభుత్వ-అపోలో సమన్వయంలో కొనసాగుతున్న సమయంలోనే 70 శాతం పైగా ప్రభుత్వ వైద్యులు, సిబ్బందిని బదిలీల పేరిట ఇతర ఆస్పత్రులకు పంపారని, ఇక ప్రైవేటు పరమైతే ప్రభుత్వం పరంగా ఏఒక్కరు విధులు నిర్వహించాల్సిన అవసరం ఉండదన్నారు. జనసేన పార్టీ జిల్లా నాయకులు దయారామ్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిని పూర్తిగా ప్రైవేటుకు అప్పగిస్తే సహించేదిలేదని, చిత్తూరు ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. లోక్‌సత్తా పార్టీ నాయకులు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిని తరలించకుండా ప్రభుత్వ వైద్యకళాశాలగా మార్పు చేయాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు గొంతు విప్పాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గంగరాజు మాట్లాడుతూ మంగళవారం అమరావతిలో జరగనున్న సమావేశంలో ఆస్పత్రిని ప్రభుత్వమే కొనసాగించేలా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు ఆసుపత్రి వద్ద ధర్నా చేయనున్నట్లు తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శి గోపీనాథ్, జనసేన నాయకులు యశ్వంత్, ఏఐటీయూసీ నాయకులు దాసరిచంద్ర, ప్రజా నాట్యమండలి మహిళా సమాఖ్య నాయకులు విజయగౌరీ, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు ధనుంజయ, మణి, లోచన్, పుష్ప, వెంకటేష్, జమీలాబీ, కుమారి, కోమల, బాలాజీ, రమేష్, బాబు, జయశంకర్, రిషికేశవ పాల్గొన్నారు.

# భూసమస్య పరిష్కారంలో అంతులేని జాప్యం

తిరుపతి,:భూసమస్యలు ఎంతకూ పరిష్కారం కావడం లేదనడానికి 'స్పందన'లో వెల్లువెత్తే అర్జీలే నిదర్శనం. తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందనలో వచ్చిన అర్జీలను ఇన్‌ఛార్జి జేసీ పెంచల కిశోర్‌తో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండ రామిరెడ్డి, శ్రీనివాసరావు, భాస్కర నాయుడు, నరసింహులు, కలెక్టర్ ఏవో జయరాములు పరిశీలించారు. మొత్తం 145 అర్జీలు రాగా అందులో 112 రెవెన్యూ సమస్యలపైనే ఉండటం గమనార్హం. అర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సూచిస్తుండగా.. మరోవైపు నాలుగైదుసార్లు అర్జీలు ఇచ్చినా పరిష్కారం మాత్రం శూన్యమని బాధితులు వాపోతున్నారు. ఏర్పేడు మండలంలోని రాజులపాళెం గ్రామం మాది. పదినెలలుగా అంగన్‌వాడీ కేంద్రం తెరుచుకోవడంలేదు. భాకరాపేట మండలానికి చెందిన రాజమ్మ కార్యకర్తగా విధులు నిర్వహిస్తోంది. ఆమె రాకపోవడంతో గర్భిణులు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందడంలేదు. నాలుగుసార్లు స్పందనలో అర్జీలు ఇచ్చాం. అయినా పరిష్కారం లేదు. కొత్తగా ఎవరినైనా నియమించి కేంద్రాన్ని తెరిపించాలని మరోసారి వినతిపత్రం అందజేసేందుకు వచ్చాం. తిరుపతి శాసన సభ్యుడి అనుచరుడు దళితుల భూములను ఆక్రమించుకుంటున్నారని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వారికే వత్తాసు పలుకుతున్నారని రాష్ట్ర దళిత నాయకుడు చింతమాకుల రెడ్డెప్ప ఆరోపించారు. దళితుల



భూములకు రక్షణ కల్పించాలంటూ కలెక్టరేట్ ఎదుట బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. తిరుపతి అర్బన్ మండలం మంగళం సమీపంలోని కోళ్లఫారాలు-2లో చెన్నాయగుంట లెక్కదాఖలా సర్వేనంబరు 229లో 1983లో ప్రభుత్వం దళితులకు భూములను కేటాయించిందన్నారు. సదరు భూమిని శాసన సభ్యుడి అనుచరుడినని చెప్పుకొనే తితిదే ఉద్యోగి పళనియాదవ్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టేందుకు యత్నించారని, హక్కుదారులు అడ్డుకుని తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. తక్షణం చర్యలు చేపట్టి, దళితుల భూములను దళితులకే దక్కేలా చర్యలు తీసుకోవాలని ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

### పథకాలు నిరుపేదలకు

# అందించడమే లక్ష్యం:గవర్నర్



తిరుపతి,: కేంద్రం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందించడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు.తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు మన సంకల్పం-వికసిత్ భారత్ యాత్ర వాహనాన్ని జెండాఊపి ప్రారంభించారు. తిరుపతి నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక రాజకీయ నాయకులు కుమ్మక్కై కోట్లలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని భాజపా నాయకులు ఆరోపించారు. తిరుపతి నగరపాలకసంస్థలో రూ.4వేల కోట్లకుపైగా జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై చర్యలు తీసుకోవాలంటూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వినతిపత్రం సమర్పించారు. నగరపాలిక టీడీఆర్ కమిటీలో ఇద్దరు వ్యక్తులు ఆస్తి యజమానులు కానప్పటికీ వారికి బాండ్లు అందజేశారన్నారు. కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో భాజపా జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, కార్యదర్శి మునిసుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధులు భానుప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.శ్రీవారి దర్శనార్థం గవర్నర్ అబ్దుల్ నజీర్‌తిరుమల చేరుకున్నారు. ఆయనకు రచనా అతిథిగృహం వద్ద తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డి స్వాగతం పలికారు.

# స్థలాలు బదిలీ చేశారు.. పునాదులు మరిచారు

నగరి: నగరి పురపాలక సంఘానికి నూతన భవనం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఆచరణలో ప్రతిపాదనల దశలోనే కొనసాగుతోంది. నగరి మేజర్ పంచాయతీ.. మరో పది పంచా యతీలు విలీనమై 2005లో పుర పాలక సంఘంగా ప్రకటించారు. నేటికి పుష్కరన్నర కాలం గడిచినా పురపాలకానికి సొంత భవనం కలగా మిగిలింది. గ్రామం పట్టణమైనా, పంచాయితీ భవనంలోనే పురపాలక సంఘ కార్యకలాపాలు నేటికీ కొనసాగుతున్నాయి. చాలీచాలని సమావేశ గది, ఇరుకు అగ్గిపెట్టి లాంటి గదుల్లో అధికారులు, సిబ్బంది విధి నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. సొంత భవన నిర్మాణానికి గతంలో పలుమార్లు నిధులు మంజూరవడం, సరిపడా స్థలం లేక వెనక్కిమళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఎట్టకేలకు గత మార్చిలో మంత్రి రోజా స్పందించి ప్రత్యేక శ్రద్ధ చూపి పురపాలక సంఘ భవనం కోసం తిరుపతి-చెన్నై హైవే పక్కనే స్థలం ఎంపిక చేశారు. అది ఆర్టీసీకి చెందినది కావడంతో ప్రత్యామాయ స్థలాన్ని పురపాలక నుంచి ఆర్టీసీకి బదిలీ చేశారు. ఆ సంస్థ నుంచి ఈ సంస్థకు, ఇక్కడి నుంచి అక్కడకు స్థలాల బదిలీల లావాదేవీలు ప్రభుత్వ అనుమతులు పూర్తిస్థాయిలో జరిగి పది నెలలు దాటింది. పురపాలక సంఘ బస్టాండ్‌ని ఆర్టీసీ వినియోగిస్తోంది. దీంతో పురపాలక భవన ఏర్పాటుకు అడుగులు



ప్రతిపాదన దశలోనే ఆగిపోయాయి. శిథిల ఆర్టీసీ బస్టాండ్ మందుబాబులు, బిక్షగాళ్లకు నిలయమైంది. కనీసం ఆ స్థలాన్ని చదును చేసి పురపాలక సంఘ ఆధీనంలోకి తీసుకోవడానికి అధికారులు ఎందుకో అంతగా శ్రద్ధ చూపడం లేదు. హైవేలో విలువైన స్థలం అన్యాక్రాంతం కాకుండా కనీసం కంచె అయినా వేసి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పురపాలక సంఘ నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం.

# తెగుళ్ల దాడి.. ధరలు పతనం



పుంగనూరు:తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో తోటలు ఆశాజనకంగా ఉన్నాయి. రాయపూర్‌లో ప్రస్తుతం సీజన్ కావడంతో తమిళనాడులో టమాటా దిగుబడులు ఊపందుకున్నాయి. ఈ ప్రభావం ఇక్కడి మార్కెట్ల చూపింది. వారం కిందట 15కిలోల పెట్టె రూ.400 నుంచి రూ.450 మధ్య పలికింది. ఆదివారం పుంగనూరు టమోటా మార్కెట్‌కు 30టన్నులు, వి.కోటలో 28 టన్నులు, పలమనేరులో 52 టన్నులు మాత్రమే దిగుబడి వచ్చింది. మామూలుగా ఇంత తక్కువ సరకు వస్తే పోటీ పడి ధర పెరుగుతుంది. అయితే కిలో ధర మాత్రం రూ.10నుంచి రూ.12 మధ్యనే పలికింది. ఇతర ప్రాంతాల వ్యాపారులు రాకపోవటంతోనే ఇలా జరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. గత సీజన్‌లో మంచి టమాటా ధరలు పలకడంతో సాగు గణనీయంగా పెరిగింది. దుక్కులు, పైరు, ఎరువులు, కలుపు తీయడం, మందులు, కట్టెలు, దారం తదితర వాటిపై ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వెచ్చించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో టమాటా సాగుచేసిన రైతన్నలు ధరలు తగ్గుముఖం పట్టడంతో ఆందోళన చెందుతున్నారు. వాతావరణ ప్రభావంతో తెగుళ్ల దాడితో పురుగు మందుల కోసం అధికంగా వెచ్చించామని.. ధరలు లేకపోతే ఇబ్బందులు పడతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని.. ఇక్కడి ప్రభావం అంత లేదని, రానున్న 20 రోజుల్లో టమోటా ధరలు పెరగవచ్చని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. పుంగనూరు, పలమనేరు, వి.కోట పట్టణాల్లోని టమాటా మండీల్లో వందల మందికి ఉపాధి కరవైంది. సీజన్‌లో వేలాది టన్నుల సరకు వస్తుంది. దింపడం, ఎగుమతి చేయడం, గ్రేడింగ్ వంటి పనులతో వారికి ఉపాధి లభించేది. ప్రస్తుతం ఈ మూడు మార్కెట్లకు కలిపి 100- 120టన్నుల మాత్రమే వస్తుంది. దీంతో కూలీలు తగ్గడమే కాక అనుబంధంగా ఉండే ప్రైవేట్ వాహనదారులకు ఉపాధి లభించడం లేదు.

# సూక్ష్మసేద్యం లక్ష్యం ప్రశ్నార్థకం

చిత్తూరు:పరికరాలు అందజేయలేమని డ్రిప్ కంపెనీలు చేతులెత్తేశాయి.. డీడీలు సమర్పించి పరికరాలకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులకు ఇక ఎదురుచూపులు తప్పవు.. అసలు ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి.. అర్హులైన లబ్ధిదారుల నుంచి డీడీలను కంపెనీలు తీసుకోవడం నిలిపేశాయి.. ఇదీ జిల్లాలో సూక్ష్మసేద్యం పథకం అమలు దుస్థితి.జిల్లాలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. జిల్లా ఉద్యాన పంటల సాగుకు ప్రసిద్ధి. పశ్చిమ ప్రాంత మండలాల్లో కూరగాయలు, పండ్లు, పూలతోటలు విస్తారంగా సాగు చేస్తారు. ఎలాంటి జీవ నదులు లేవు. బోరు నీరే సాగుకు ప్రధాన నీటి వనరు. సకాలంలో వర్షాలు కురిస్తేనే పంటల సాగు. వర్షాభావం ఏర్పడితే లేనట్లే. ఈ పరిస్థితుల్లో రైతులు బిందు, తుంపర్ల సేద్యం వైపు ఆసక్తి కనబరిచి బిందుసేద్యంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. తెదేపా పాలనలో దేశంలోనే రెండో స్థానం..: తెదేపా ప్రభుత్వ పాలనలో బిందు, తుంపర్ల సేద్యంలో జిల్లా దేశంలోనే రెండో స్థానంలో నిలిచి పురస్కారం కైవసం చేసుకుంది. ఇంతటి ప్రాధాన్యంగల పథకం అమలులో వైకాపా ప్రభుత్వం చేతులెత్తేసింది. నాలుగేళ్లలో పథకం అమలు ప్రకటనలకే పరిమితమైంది. నాలుగు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా ఆలోగా ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. బిందు సేద్యం రాయితీలకు అన్నదాతలు పడరానిపాట్లు పడుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుంచి పరికరాల అమర్చేవరకు లబ్ధిదారులకు అవస్థలు తప్పడం లేదు.లక్ష్యం.. ప్రకటనల్లోనే..: జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో సూక్ష్మనీటి సాగు పథక లక్ష్యం ఏడువేల హెక్టార్లుగా నిర్దేశించారు. ఆర్బీకేల్లో పేర్లు నమోదు చేసుకుంటే అర్హులందరికీ పథకాన్ని వర్తింపజేస్తామని ఆర్భాటపు ప్రకటనలే తప్ప క్షేత్రస్థాయిలో భిన్నంగా ఉంది. ఇప్పటివరకు 16,143 మంది



రైతులు 15,350 హెక్టార్లకు బిందు సేద్యం రాయితీలకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం క్షేత్రస్థాయి పరిశీలన, వ్యయ అంచనాలు నమోదు, రైతు వాటా నగదు చెల్లింపు, పరికరాల సరఫరా, అమర్చడం నిలిచిపోయింది. ఇప్పటివరకు 4,153 హెక్టార్లకు మంజూరు చేసి 3,200 హెక్టార్లకే పరికరాలు అందజేశారు.బకాయిలు రూ.48 కోట్లు..: జిల్లాకు సంబంధించి 18 డ్రిప్ కంపెనీలకు ప్రభుత్వం రూ.48 కోట్లు చెల్లించాల్సి ఉండగా.. రాష్ట్ర స్థాయిలో రూ.800 కోట్లు బకాయిలు ఉన్నాయి. గతేడాది బిల్లులు చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. బిల్లులు రాకపోవడంతో పరికరాల సరఫరా పూర్తిగా నిలిపేయగా లబ్ధిదారుల పొలాల క్షేత్రస్థాయి పరిశీలన నిలిపేశారు. దీంతో పథకం అమలు పూర్తిగా స్తంభించింది.అర్హులందరికీ అందజేస్తాం..: డీడీలు చెల్లించిన రైతులకు వెంటనే పరికరాల సరఫరాకు చర్యలు చేపట్టాం. అర్హులైన రైతులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తాం. బకాయిల విడుదలలో జాప్యంతో కంపెనీలు పరికరాల సరఫరాలో ఆలస్యం చేస్తున్నాయి.

# శీతల గిడ్డంగి నిర్మాణంపై ప్రభుత్వ నిర్లక్ష్యం



పలమనేరు:ఈ ప్రభుత్వంలో రైతుల కష్టాలు తీరేలా లేవు. పడమటి మండలాల్లో ఉద్యాన పంటల సాగు ప్రధానమైంది. ముఖ్యంగా ఏటా 20 వేల హెక్టార్లలో సాగయ్యే బంగాళాదుంప చేతికి వచ్చేసరికి ధరలు పడిపోవటం, నిల్వకు ఆస్కారం లేక అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల కష్టం తీర్చడానికి శీతల గిడ్డంగులు అవసరమని గత తెదేపా ప్రభుత్వం గుర్తించింది. బంగాళాదుంపలు నిల్వచేసి డిమాండ్ ఉన్న సమయంలో విక్రయించు కొనేలా శీతల గిడ్డంగి పనులు రూ.5 కోట్లతో ప్రారంభించింది. జిల్లాలోని పలమనేరు, కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల రైతులకు అనువుగా పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వి.కోట మండలం కుంబార్లపల్లెలో 2018లో అప్పటి మంత్రి అమరనాథరెడ్డి శీతల గిడ్డంగి మంజూరు చేయించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. వెంటనే పనులు ప్రారంభించారు. పునాదులు పూర్తయి పిల్లర్ల పనులు మొదలుపెట్టారు. ఈలోగా ప్రభుత్వం మారి వైకాపా అధికారంలోకి రావడంతో ఇక్కడి వైకాపా నాయకులు అడ్డుపడ్డారు. నిధులు అందుబాటులో ఉన్నా.. పనులు నిలిచిపోయాయి. ఐదేళ్లుగా అడుగు ముందుకు పడలేదు. పునాదుల్లో పిచ్చిమొక్కలు పెరిగాయి. వైకాపా ప్రభుత్వ వైఫల్యానికి సాక్షిగా శిలాఫలకం వెక్కిరిస్తూ దర్శనమిస్తోంది. ఇక్కడి రైతుల కష్టాన్ని ఇతర రాష్ట్రాల వ్యాపారులు, దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి తమ రాష్ట్రాల్లోని శీతల గిడ్డంగుల్లో భద్రపరచి డిమాండ్ వచ్చినప్పుడు అధిక ధరకు విక్రయిస్తున్నారు. అదే ప్రభుత్వం ఇక్కడ గిడ్డంగులు నిర్మించి రైతులకు అందుబాటులోకి తెస్తే.. కిలోకు రూపాయి చెల్లించి భద్రపరుచుకునే అవకాశం వస్తుంది. ఈలోగా ప్రభుత్వం మారి వైకాపా అధికారంలోకి రావడంతో ఇక్కడి వైకాపా నాయకులు అడ్డుపడ్డారు. నిధులు అందుబాటులో ఉన్నా.. పనులు నిలిచిపోయాయి. ఐదేళ్లుగా అడుగు ముందుకు పడలేదు. పునాదుల్లో పిచ్చిమొక్కలు పెరిగాయి. వైకాపా ప్రభుత్వ వైఫల్యానికి సాక్షిగా శిలాఫలకం వెక్కిరిస్తూ దర్శనమిస్తోంది. పుంగనూరులో ప్రైవేటు శీతల గిడ్డంగులు 8 ఉండగా ప్రభుత్వ గిడ్డంగి ఒక్కటీ లేదు. ఉన్నా అవి వ్యాపారుల చేతుల్లో ఉన్నాయి. రైతులకు వారు అద్దెకు ఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. దీన్ని అధిగమించేందుకు మార్కెట్ కమిటీలు పలమనేరు, కుప్పం, పుంగనూరులో గిడ్డంగులు నిర్మించాల్సి అవసరం ఉంది. శీతల గిడ్డంగి నిర్మాణ పనులు నిలిచిన విషయం మాదృష్టిలో ఉంది. పిల్లర్ల దశలోనే పనులు ఆగిపోవడంపై ఉన్నతాధికారులకు తెలియజేశాం. వారి అనుమతితో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

# పోలవరం ముంపుపై మరోసారి అధ్యయనం

భద్రాచలం, : పోలవరం బ్యాక్ వాటర్‌తో కిన్నెరసాని, ముర్రేడువాగుల ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి ఆ నదుల నీరు వెనక్కి పోటేస్తుందని, తద్వారా తెలంగాణలోని పలు ప్రాంతాలు మునిగిపోతాయన్న రాష్ట్ర ఆందోళనలపై కేంద్ర జలశక్తి శాఖ స్పందించింది. పోలవరం నిర్మాణంతో కిన్నెరసాని, ముర్రేడువాగుల వాగులపై పడే ప్రభావం గురించి తెలంగాణను సంప్రందించి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి డిమార్కెషన్ చేయాలని ఏపీని ఆదేశించింది. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్‌కు కేంద్రజలశక్తి శాఖ లేఖ రాసింది. పోలవరం బ్యాక్ వాటర్‌పై సంయుక్త సర్వేకు అంగీకరించబోమని ఇంతకాలం చెబుతూ వస్తున్న ఏపీకి కేంద్ర జలశక్తి శాఖ తాజా నిర్ణయం షాక్ ఇచ్చిన్నట్లయింది. 13వ తేదీన పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సహ పలు రాష్ట్రాలతో కేంద్ర జలశక్తిశాఖ సమావేశం కానున్న నేప?థ్యంలో ఈ లేఖ ఎంతో ప్రాధన్యతను సంతరించుకుంది. పోలవరం బ్యాక్ వాటర్‌తో కిన్నెరసాని, ముర్రేడువాగుల ఫరిదిలో 891ఎకరాలు ముంపునకు గురవుతాయని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కిన్నెరసాని, ముర్రేడువాగులతో పాటు గోదావరిలో కలిసే మొత్తం 35ఉపనదుల ప్రవాహంపై పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం ఏ మేరకు ఉంటుందో సర్వే చేసి, డిమార్కెషన్ చేయాలని తెలంగాణ గత కొన్ని ఏళ్లుగా పట్టుబడుతోంది. 2022 నవంబర్ 10న పోలవరం ముంపుపై భద్రాద్రి ఏజెన్సీలోని ప్రాంతాల్లో ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ అధికారులు ముంపుపై ప్రాథమిక సర్వే చేసిన విషయం తెలిసిందే. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై క్షత్రస్థాయి అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేప?థ్యంలో పోలవరం ప్రాజెక్టు ఆథారిటీ(పీటీఏ) ఇరు రాష్ట్రాలకు చెందిన నీటి పారుదలశాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇది ప్రాథమిక సర్వే మాత్రమేనని, మలివిడత మరో సర్వే ఉంటుందని నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే బ్యాక్ వాటర్ కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని గ్రామాలతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన సరిహద్దుల్లోని



గోదావరి నదీ పరివాహక గ్రామాలు ముంపునకు గురి కానున్నాయి. అయితే ఈ ముంపు ప్రభావం ఎంత మేరకు ఉంటుంది? క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఏమిటి? ఎంత మంది నిర్వాసితులు కానున్నారు ?, ముఖ్యంగా భద్రాద్రి రామాలయానికి ఎంతమేరకు ముంపు పొంచి ఉంది, పరివాహక ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు, చారిత్రక కట్టడాల పరిస్థితి ఏమిటి వంటి ప్రశ్నలకు నేటి వరకు పూర్తిస్థాయిలో సమాధానం లేదు. వాస్తవానికి పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా రామాలయంతో పాటు నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు, చారిత్రక నిర్మాణాలకు భారీగా ముంపు ప్రమాదం పొంచి ఉందని ఇప్పటికే సాగునీటిరంగ నిపుణులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావం ఎంత మేరకు ఉంటుందనే విషయమై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలనే డిమాండ్ వినిపిస్తూనే ఉంది. ఈ క్రమంలో గతంలో బీజేపీ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్‌జీటీ)లో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై విచారించిన ఎన్‌జీటీ ముంపు ప్రభావంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. ఒడిశా, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ముంపు ప్రాంతాల్లో ఇందుకోసం స్వతంత్ర సంస్థతో అభిప్రాయ సేకరణ చేయాలని ధర్మాసనం సూచించింది. 2018 చివర్లో సుప్రీంకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది.

# 'జలకళ'పై రైతుల్లో తీవ్ర అసంతృప్తి

ఏలూరు:ప్రభుత్వం తెచ్చిన 'వైఎస్ఆర్ జలకళ' పథకం రైతులకు ఏమాత్రం అక్కరకు రాని దుస్థితి నెలకొంది. ఈ పథకం అమలు అత్యంత పేలవంగా ఉందంటూ రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్న తీరుతో బోర్లు వేసుకు నేందుకు సైతం చాలాచోట్ల రైతులు ముందుకు రాని పరిస్థితి ఏర్ప డింది. 2020 సెప్టెంబర్ 28న వైఎస్ఆర్ జలకళ పథకానికి ప్రభు త్వం శ్రీకారం చుట్టింది. జిల్లాలో మొత్తం 3,705 బోర్లు వేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకున్నారు. గడిచిన రెండున్నరేళ్లలో అధికారుల లెక్కల ప్రకారం చూస్తే 1,178 బోర్లు వేసినట్లు చూపిస్తున్నారు. లక్ష్యం మేరకు రెండువేలకుపైగా బోర్లు వేయాల్సి ఉన్నప్పటికీ ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. ఇక వేసినట్లు లెక్కలు చూపు తున్న బోర్లలో సగానికి కూడా విద్యుద్దీకరణ జరగలేదని రైతులు చెబుతున్నారు. అంటే బోరు వేసినా రైతులకు ఏమాత్రం ప్రయో జనం చేకూరలేదని తేటతెల్లమవుతోంది. జలకళ పథకంలో ఉన్న లోపాలే దీనికి కారణంగా రైతులు చెబుతున్నారు. రెండున్నర ఎకరా ల నుంచి ఐదెకరాలు వరకూ ఉన్న ప్రతి రైతూ జలకళలో బోరు వేసుకునేందుకు అర్హులే. బోరు కోసం దరఖాస్తు చేసుకుని నెలలు, ఏళ్లు గడుస్తున్నా వేసిన పరిస్థితి లేదని రైతులు చెప్పుకొ స్తున్నారు. జలకళ పర్యవేక్షణ సైతం అత్యంత దారుణంగా ఉందనే భావన రైతులకు వ్యక్తమవుతోంది. ఈ పథకంలో కాంట్రాక్టర్‌దే ఇష్టారాజ్యం అన్నట్లు సాగుతోంది. తొలుత విద్యుత్ కనెక్షన్ కూడా ప్రభుత్వమే ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తర్వాత విద్యుత్ కనెక్షన్ రైతులు వేయించుకోవాలని మాటమార్చింది. ఇది అత్యంత ఖర్చుతో కూడుకున్న పని కావడంతో రైతులు జంకుతున్నారు. 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2022 నవంబర్ 30వ తేదీ వరకూ జిల్లాలో 127 బోర్లు మంజూరైతే 57 బోర్లకు మాత్రమే డ్రిల్లింగ్ జరిగింది. దీనిలో విద్యుద్దీకరణ పూర్తయిన బోర్లు కేవలం ఆరు మాత్రమే. దీన్నిబట్టి జలకళ జిల్లాలో ఏవిధంగా ముందుకు సాగుతుందో చెప్పనక్కర్లేదు. బోరు వేయాలంటే కనీసంగా రూ.ఐదు లక్షలకుపైనే ఖర్చవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం మాత్రం రూ.రెండు లక్షలు మాత్రమే జలకళ పథకంలో అందిస్తోంది. ఈ నేపథ్యంలో ఉచిత బోరు అంటూ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేకుండాపోయిందని రైతులు చెబుతున్నారు.



రైతులకు బోరు మంజూరైతే సంబంధిత కాంట్రాక్టర్ రైతులతో మాట్లాడి బోరు వేయాల్సి ఉంటుంది. అయితే చాలాచోట్ల ఆవిధంగా కాకుండా రైతులే అన్ని ఖర్చులూ పెట్టుకుని బోరు వేసుకోవాలని కాంట్రాక్టర్లు సూచిస్తున్నారు. బోరు వేసుకున్న తర్వాత తాము వచ్చి రిగ్గుతో ఫొటో తీసుకుంటామని, ప్రభుత్వం సొమ్ము వేసిన తర్వాత రైతుకు ఇస్తామని చెబుతున్నారు. దీనిలో అధికార పార్టీ నాయకుల జోక్యం విపరీతంగా ఉంటోందని రైతులు చెప్పుకొస్తున్నారు. బోరు వేయించుకునే రైతులు కనీసంగా రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు అనేక మండలాల్లోని రైతులు వాపోతున్నారు. సొంత సొమ్ము ఖర్చు పెట్టుకుని బోరు వేసుకునే స్థోమత ఉంటే జలకళ పథకంలో దరఖాస్తు చేసుకోవడం ఎందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే చాలాచోట్ల మంజూరైన బోర్లు కూడా వేయకుండా ఉండిపోయినట్లు రైతులు చెబుతున్నారు. జలకళ పథకంలో ఏదైనా సమస్య వస్తే గ్రామస్థాయిలో రైతులు ఏఅధికారిని కలవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో కాంట్రాక్టర్, స్థానిక వైసిపి నాయకులు చెప్పిందే వేదం అన్నట్లు తయారైంది. ఇలా అనేక కారణాలు ఉండటంతో రైతులు బోర్లు వేసుకునేందుకు సైతం ముందుకు రావడం లేదని తెలుస్తోంది. జలకళ పథకంలో బోర్లు వేసుకునే విషయంలో ఎదురవుతున్న సమస్యలతో రైతులు బోరుమంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని జలకళ అమలులో సమస్యలపై కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తే రైతులు ముందుకొచ్చే పరిస్థితి ఉంటుంది. లేకపోతే ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమం ఎండమావిగానే మిగిలిపోయే పరిస్థితి ఏర్పడనుంది.

# నాలుగు లైన్లుగా ఆదోని బైపాస్ రోడ్డు



ఆదోని:పట్టణ శివారులో 167వ జాతీయ రహదారికి అనుసంధానంగా ఆదోని – ఎమ్మిగనూరు రహదారి నుంచి ఆదోని – పత్తికొండ రహదారి మీదుగా ఆదోని – ఆలూరు రహదారి వరకు కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డును 150 అడుగుల్లో నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన ఆర్‌అండ్‌బి శాఖ, ఎన్‌హెచ్ శాఖ అధికారులతో బైపాస్ రోడ్డు నిర్మాణంపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని నాలుగు లైన్లుగా మార్పు చేసి 100 నుంచి 150 అడుగులకు విస్తరించేందుకు రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం బైపాస్ రోడ్డు నిర్మాణానికి 100 అడుగుల భూసేకరణ జరిగిందని చెప్పారు. దీనిని మరో 50 అడుగులు పెంచి 150 అడుగులతో నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాలుగు లైన్ల రోడ్డుగా బైపాస్ రోడ్డు నిర్మించాలని జాతీయ రహదారుల మండలి డైరెక్టర్ సూచించారని, ఈ మేరకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఇప్పటికే మార్క్ వేసిన 100 అడుగుల రోడ్డు పనులు చేపట్టాలని, రెండో విడతగా మిగిలిన రోడ్డు విస్తరణకు భూసేకరణ చేసేందుకు చర్చించుకుందామని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారని వివరించారు. బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం త్వరలోనే టెండర్లు పిలుస్తారని, రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభమ వుతాయని తెలిపారు. అలాగే మరో 50 అడుగుల కోసం భూ సేకరణ రెండో విడతగా చేపడతామన్నారు. బైపాస్ రోడ్డులో భూములు, ప్లాట్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు. ఎన్‌హెచ్ నిబంధనల ప్రకారం నష్టపరిహారం ఉంటుందని చెప్పారు. బైపాస్ రోడ్డు బాధితులు ఎవరూ నష్ట పరిహారం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బాధితులందరికీ ఆశించిన స్థాయి కన్నా అధికంగానే పరిహారం ఇచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఆదోని పట్టణ అభివృద్ధికి, బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం అందరూ సహకరించాలని కోరారు. ఎన్‌హెచ్ శాఖ అధికారి ఇంద్ర, ఎమ్మెల్యే ప్రత్యేక సలహాదారులు నరసింహమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి' సోషల్ ఆడిట్‌లో రూ.66వేల రికవరీకి ఆదేశం

నందవరం :మండలంలో ఉపాధి హామీ చట్టంలో రూ.కోట్లలో పనులు జరిగితే రూ.66 వేలు రికవరీ చూపించి చేతులు దులుపుకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ ప్రజా వేదిక సమావేశం నిర్వహిం చారు. ఉపాధి హామీ అడిషనల్ పీడీ సలీం బాష హాజరయ్యారు. మండలంలో ఉపాధి హామీ చట్టం కింద 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి 31 వరకు 14 పంచాయతీల్లో రూ.1.59 కోట్ల ఉపాధి పనులు జరిగాయి. గ్రామాల్లో ఉపాధి పనుల్లో రికవరీ మాత్రం రూ.66,874 రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. రికవరీకి ఆదేశించిన పంచాయతీల్లో అత్యధికంగా నాగలదిన్నె రూ.43,032, అత్యల్పంగా కనకవీడు రూ.310, సోమలగూడూరు రూ.3750, గురజాల రూ.1500, ఇబ్రహీంపురం రూ.1074, మిట్టా సోమాపురం రూ.4874, నందవరం రూ.709, నది కైరవాడి రూ.1625, పొనకలదిన్నె రూ.7500 చొప్పున రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే కొన్ని పనుల్లో రీప్లేస్‌మెంట్ కింద రూ.1,66,803 తిరిగి చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. రూ.కోట్లలో పనులు జరిగితే రూ.వేలల్లో రికవరీ చూపించడంతో అక్కడికి వచ్చిన ప్రజలు అవాక్కయ్యారు. ఇలాగే సామాజిక తనిఖీలు జరిగితే ప్రభుత్వానికి సామాజిక తనిఖీ కోసం అయ్యే ఖర్చు



డబ్బులు కూడా రాని పరిస్థితి ఉంటుందని ప్రజలు విమర్శలు వ్యక్తం చేశారు. జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి సిద్ధ లింగమూర్తి, డిఆర్‌డిఒ ఎఒ షరీఫ్, ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఏపీడీ అల్లిపీరా, క్వాలిటీ కంట్రోలర్ గోవర్ధన్, పిఆర్ ఎఇ జయన్న, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, ఎపిఒ మాలిక్ బాషా పాల్గొన్నారు. మిట్టా సోమాపురం ఫీల్డ్ అసిస్టెంట్ వీరస్వామి అవినీతికి పాల్పడుతున్నారని, వెంటనే తొలగించాలని మిట్టా సోమాపురం సర్పంచి లక్ష్మీదేవి తనయుడు, వైసిపి నాయకులు నరసింహులు కోరారు. సోషల్ ఆడిట్‌లో జిల్లా అడిషినల్ పీడీకి గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

# రైతులకు మీటరు కష్టాలు!

అమరావతి : వ్యవసాయ పంప్‌సెట్లకు విద్యుత్తు మీటర్ల బిగింపు కష్టాలు ఆదిలోనే మొదల వుతున్నాయి. బ్యాంకు ఖాతాల్లో కనీస బ్యాలెన్సు రూ.వెయ్యి ఉండాల్సిందేనని బ్యాంకులు డిమాండ్ చేస్తున్నాయి. అదేవిధంగా.. వ్యవసాయ విద్యుత్తుకు 5 హార్స్‌పవర్ ఐఎసఐ విద్యుత్తు మోటార్లను మాత్రమే వాడాలం టూ ఇంధన శాఖ మార్గదర్శకాలు ఉన్నాయి. అయితే.. 10 హార్స్‌పవర్ మోటార్లను రైతులు అత్యధికంగా వాడుతున్నా రు. అదేవిధంగా 200 అడుగులు కంటే ఎక్కువలోతుకు తవ్విన పంప్ సెట్లకు అధిక లోడు విద్యుత్తు పడుతుంది. ఇప్పటిదాదా విద్యుత్తు వినియోగంపై లెక్కలు తీయలేదు. ఇప్పుడు లెక్కలు తీస్తే.. 10 హార్స్‌పవర్ మోటార్ల వాడకం పై జగన్ సర్కారు తీసుకునే నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న భయాందోళనలను రైతులు వ్యక్తంచేస్తున్నారు. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట ఐదెకరాలకు మించ ని కుటుంబాలకే ఉచిత వ్యవసాయ విద్యుత్తు పథకం వర్తిస్తుందని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు పెంచినట్లే పెంచి... తండాలు, ఎస్సీ కాలనీలకు మాత్రమే ఈ పథకాన్ని జగన్ సర్కారు పరిమితం చేసింది. మైదాన ప్రాంతాల్లోనూ.. ఎస్సీ కాలనీలకు అవత ల నివసించే ఎస్సీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని సర్కారు అమలు చేయడం లేదు. అదేతరహాలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకం అంటూనే, స్మార్ట్ మీటర్లు బిగించాక.. రెండున్నర ఎకరాల మాగాణి.. ఐదెకరాల మెట్ట భూములంటూ పాత మార్గదర్శకాల బూజును దులుపుతుందేమోనన్న భయం రైతులను వణికిస్తోంది. కేంద్రం నిర్దేశించకపోయినా రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్(ఆర్‌డీఎస్ఎస్) పేరిట రాష్ట్రంలో వ్యవసాయ పంప్ సెట్లన్నింటికీ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు విద్యు త్తు పంపిణీ సంస్థలు సిద్ధమయ్యాయి. ఇందుకోసం రాష్ట్రం లో 18.56 లక్షల మీటర్లను కొనుగోలు చేసేందుకు టెండర్లను పిలిచాయి. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లను 'ఏపీసీపీడీసీఎల్' అమర్చింది. రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకం 2004 నుంచి అమలులోకి వచ్చింది. ప్రభుత్వాలు మారుతున్నా .. ఈ పథకం నిరాటంకంగా కొనసాగుతోంది. వ్యవసాయ విద్యుత్తు కింద రైతు ఎంత విద్యుత్తు వాడుతున్నా నాటి ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర రెడ్డి, కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబునాయుడు ప్రభుత్వాలు లెక్కలు కట్టే ప్రయత్నం చేయలేదు. వ్యవసాయానికి ఎంతైనా విద్యుత్తును ఇస్తామని గత ప్రభుత్వాలు ప్రకటించాయి. అలాగే అమలు చేశాయి కూడా. కానీ, జగన్ అధికారంలోకి రాగానే.. అన్ని వర్గాలతో పాటు రైతులకూ




కష్టాలు మొదలయ్యాయి. వ్యవసాయ విద్యుత్తు వాడకానికీ లెక్కాపత్రం ఉండాలని ఆయన ఆదేశించారు. ఇందుకోసం ప్రతి వ్యవసాయ పంప్‌సెట్‌కూ మీటర్లను బిగించాలన్న నిర్ణయానికి వచ్చారు. అయితే, శ్రీకాకుళం జిల్లాలో వాటి బిగింపు తర్వాత... ఎంత విద్యుత్తు వాడకం జరిగిందో .. గతంలో విద్యుత్తు వాడకానికి .. మీటర్ల బిగింపువల్ల తగ్గిన విద్యుత్తు వినియోగానికి మధ్య వ్యత్యాసమెంతో డిస్కమ్‌లు వివరించలేక పోతున్నాయి. ఎంత విద్యుత్తు పొదుపు చేశారో 'ఏపీఈపీడీసీఎల్' స్పష్టం చేయలేకపోతోంది. గతంలో ప్రభుత్వం ఉచిత విద్యుత్తు పథకం కింద సబ్సిడీ రూపంలో ఎంత చెల్లించేదో .. శ్రీకాకుళం జిల్లాలో ప్రయోగాత్మకంగా వ్యవసాయపంపసెట్లకు మీటర్లు బిగించాక .. ప్రభుత్వంపై సబ్సిడీ భారం ఎంత తగ్గిందో కూడా 'ఏపీఈపీడీసీఎల్' స్పష్టత ఇవ్వడంలేదు. ప్రయోగాత్మకంగా చేపట్టిన పథకం వల్ల కలిగే ప్రయోజనం ఎంతో డిస్కమ్‌లు రైతులకు సమాధాన పరచలేని స్థితిలోకి వెళ్లిపోయాయి. ఇలాంటి తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా.. ప్రభుత్వంపై ఒక్కో వ్యవసాయ మీటరుకు రూ.35,000 భారం పడేలా డిస్కమ్‌లు మీటర్ల కొనుగోలుకు సిద్ధమయ్యాయి. ప్రభుత్వంపై భారీగా భారం పడుతున్నా, ఆస్థాయిలోనే విద్యుత్తు పొదుపు ద్వారా రెట్టింపు ఆదా అవుతుందని ఇటుప్రభుత్వంగానీ, అటు డిస్కమ్‌లుగానీ స్పష్టం చేయలేకపోతున్నాయి.

దీంతో.. అస్మదీయుల కోసం ప్రభుత్వపెద్దలు ఇచ్చిన ఆదేశాలతోనే డిస్కమ్‌లు స్మార్ట్ విద్యుత్తు మీటర్లను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. స్మార్ట్ మీటర్లను వ్యవసాయ పంప్‌సెట్లకు బిగించడం వల్ల రైతుకు ఎంత మేలు జరుగుతుందో తగ్గుతుందో డిస్కమ్‌లు వివరించలేకపోతున్నాయి. అయిన ప్పటికీశ్రీకాకుళం ప్రయోగాన్ని బూచి గా చూపిస్తూ .. రాష్ట్రంలో 18.56 లక్షల మంది రైతుల పంప్‌సెట్లకు మీటర్లను బిగించాలని డిస్కమ్‌లు సిద్ధమయ్యాయి.

# 'యువగళం'తో వైసిపి ఉక్కిరిబిక్కిరి:టిడిపి

కడప : ఓ పక్క లోకేష్ యువ గళం పాదయాత్ర, మరో వైపు అవినాష్ రెడ్డి సిబిఐ కేసులు, సొంత పార్టీ ఎమ్మెల్యేల ఎదురు దాడితో వైసిపి సర్కార్ ఉక్కిరిబిక్కిరి అవుతోందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోలీసులు ప్రజలకు రక్షక భటులా, లేదా భక్షకభటులా అని ప్రశ్నించారు.

నారా లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి వైసిపి సర్కార్‌కు చెమటలు పడుతున్నాయని అన్నారు. పాదయాత్ర ఇలాగే కొనసాగితే తమకు ఓటమి తప్పదని గ్రహించి పోలీసులను ఉసిగొల్పి పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. డిఎస్‌పి సుధాకర్ రెడ్డి నాయకత్వంలో పోలీసులు యువగళం పాదయాత్రలో



పాల్గొన్న వాలంటీర్ల పైన దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, ఒకరు ఆ సుపత్రిలో చావు బతుకులతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలకు నాయకులకు అనుమతులు ఇచ్చి నిబంధనలు ఉల్లంఘించారంటూ లోకేష్‌తో పలువురిపై కేసులు నమోదు చేయడం దారుణమని వాపోయారు.

# పోషకాల బియ్యం ఆరోగ్యానికి నయ్యం



ఆదిలాబాద్, : పేదలకు రేషన్ దుకాణాల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. ప్రజల్లో రక్తహీనత ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పోషకాలతో కూడిన ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయనున్నది. ఐరన్, బీ 12 విటమిన్, ఫోలిక్ యాసిడ్ కలిగి ఉండే ఈ బలవర్ధక బియ్యాన్ని ఈ నెల నుంచి ప్రజలకు అందించనున్నది. కాగా, వినియోగంపై అధికార యంత్రాంగం ఇప్పటికే ఆయా చోట్ల ప్రజలకు అవగాహన కల్పించింది. ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ఎలాంటి అపోహలు అవసరం లేదని సూచించింది. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర సర్కారు వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నది. ముఖ్యంగా ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రక్తహీనత ఎక్కువగా ఉన్న జిల్లాలో రేషన్ దుకాణాల ద్వారా పోషకాహార బియ్యం పంపిణీ చేయనుండగా, ఇందులో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలు ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఆదిలాబాద్ జిల్లాలో 15 నుంచి 49 ఏండ్ల వయసున్న వారిలో రక్తహీనత 57 శాతం, ఆరేండ్లలోపు చిన్నారుల్లో 67 శాతం ఉంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా చాలా మందిలో రక్తహీనత ప్రధాన సమస్యగా మారింది. దీంతో ఈ నెల నుంచి ఫోర్టిఫైడ్ రైస్‌ను పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఐరన్, బీ 12 విటమిన్, ఫోలిక్ యాసిడ్ కలిగి ఉండే బియ్యం పేదలకు బలవర్ధకమైన ఆహారంగా ఉపయోగపడుతుంది. రేషన్ దుకాణాల్లోని కార్డుదారులకు పూర్తిస్థాయిలో ఫోర్టిఫైడ్ రైస్‌ను పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాలశాఖ అధికారులు తెలిపారు. ఈ బియ్యంతో పోషకాల ఆహారం అందుతుందని అధికారులు చెబుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 355 రేషన్ దుకాణాలు ఉండగా 1,92,078 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ప్రతి నెలా ప్రభుత్వం 3494 మెట్రిక్ టన్నుల బియ్యం అందిస్తున్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 300 రేషన్ దుకాణాలు ఉండగా 1,40, 029 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ప్రతి నెలా ప్రభుత్వం 2315 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నది. జనవరి నుంచి లబ్ధిదారులందరికీ ఫోర్టిఫైడ్ రైస్ అందించనుంది. ఆదిలాబాద్ జిల్లాలో ఆరు నెలలుగా అధికారులు రేషన్ బియ్యం దుకాణాల ద్వారా సాధారణ బియ్యంలో కలిపి పంపిణీ చేస్తున్నారు. కొందరు ప్లాస్టిక్ బియ్యంగా భావించడంతో అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. బియ్యం వాడకంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పౌరసరఫరాల శాఖ అధికారులు డీలర్లకు శిక్షణ ఇచ్చారు. ఆ మేరకు డీలర్లు రేషన్ కార్డు దారులకు అవగాహన కల్పిస్తున్నారు. పేదలకు రేషన్ దుకాణాల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్ అందించబోతున్నాం. ఇది బలవర్ధకమైన ఆహారంగా ఉపయోగపడుతుంది. శరీరంలో రక్తం ఉత్పత్తి పెరగడంతోపాటు, ఎర్ర రక్తకణాల పెరుగుదలకు దోహదం చేస్తుంది. సహజ రక్తకణాలు బలంగా ఉండడానికి, ఆరోగ్యకరమైన బలమైన కణాలు, ఎర్ర రక్తకణాలను తయారు చేస్తుంది.

## ఇషాన్ కిషన్‌కు షాక్ తప్పదా?

# ఈ యువ ఆటగాడికి ఏమైంది?



ఐపీఎల్‌లో ధనాధన్ ఇన్నింగ్స్‌లతో వెలుగులోకి వచ్చిన ఆ యువ ఆటగాడు.. ఆరంభంలో జాతీయ జట్టులోనూ నిలకడ ప్రదర్శించాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో పంత్ జట్టుకు దూరం కావడంతో.. ఈ ఆటగాడే జట్టులో వికెట్ కీపర్‌గా కొనసాగాడు. కానీ నిలకడ లేమి, మానసిక ఆందోళనతో వెనుకబడ్డాడు. ఇప్పుడు జట్టుకే దూరమై.. టీ20 ప్రపంచకప్‌లో ఆడే అవకాశాన్ని చేజార్చుకునేలా కనిపిస్తున్నాడు. ఆ ఆటగాడే ఇషాన్ కిషన్ . ఈ ఏడాది జూన్ 1 ఆరంభమయ్యే పొట్టి ప్రపంచకప్‌నకు ముందు టీమ్ఇండియా చివరిగా అఫ్గానిస్థాన్‌తో ఆడే టీ20 సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో ఇషాన్‌కు చోటు దక్కలేదు. మరి ఈ ఆటగాడికి ఏమైంది? జట్టులో పోటీని తట్టుకోలేకపోతున్నాడా? టీమ్ఇండియాలో చోటు కోసం ప్రస్తుతం తీవ్రమైన పోటీ ఉంది. ఒక్కో స్థానం కోసం ఇద్దరు ముగ్గురు యువ ఆటగాళ్లు రేసులో ఉన్నారు. ఇషాన్ కిషన్ మాత్రం నిలకడ లేమితో.. జట్టులోకి వస్తూ, వెళ్తూ ఉన్నాడు. దీంతో తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు తెలుస్తోంది. జట్టుతో కొనసాగుతున్నప్పటికీ ఫైనల్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవడం అతడిని తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. నిరుడు వన్డే ప్రపంచకప్‌లో గిల్ అనారోగ్యం కారణంగా ఇషాన్ తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడాడు. కానీ ఆ తర్వాత గిల్ రావడంతో.. అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో అయిదు టీ20ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లాడాడు. చివరి రెండు మ్యాచ్‌లకు జితేశ్‌కు అవకాశం కల్పించడంతో ఇషాన్ బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌కూ అతడిని ఆడించలేదు. దక్షిణాఫ్రికాతో టెస్టులకు కేఎల్ రాహుల్ వికెట్ కీపర్‌గా ఆడతాడని తెలియడంతో ఇషాన్ మరింత కలత చెందినట్లు తెలిసింది. దీంతో ఆ సిరీస్‌కు ముందే వ్యక్తిగత కారణాలతో స్వదేశానికి వచ్చేశాడు. అప్పటి నుంచి ఆటకు విరామం తీసుకుని, వెకేషన్‌లో ఉ న్నాడు. రంజీ ట్రోఫీలో కూడా ఆడటం లేదు. ఈ నేపథ్యంలో అఫ్గానిస్థాన్‌తో సిరీస్ సెలక్షన్‌కు అతను అందుబాటులో లేడని సమాచారం. అఫ్గానిస్థాన్‌తో సిరీస్ కోసం 16 మంది ఆటగాళ్లతో టీమ్ఇండియాను ఎంపిక చేశారు. రోహిత్, యశస్వి, శుభ్‌మన్‌లో ఇద్దరు ఓపెనర్లుగా ఆడతారు. దీంతో ఓపెనర్‌గా ఆడే అవకాశం ఇషాన్‌కు లేదు. ఇక మూడో స్థానంలో కోహ్లి ఆడతాడు. దీంతో ఆస్ట్రేలియాతో సిరీస్‌తో ఆ స్థానంలో ఆడిన ఇషాన్‌కు ఇక్కడ ఖాళీ లేదు. మిడిలార్డర్‌లో ఆడతారనే కారణంతో వికెట్ కీపర్లుగా జితేశ్ శర్మ, సంజు శాంసన్‌ను తీసుకున్నారు.

"జట్టులో జితేశ్, శాంసన్ వికెట్ కీపర్లుగా ఉన్నారు. గత రెండు సిరీస్‌ల్లో శాంసన్ వికెట్ కీపింగ్ చేయలేదు. అప్పుడు ఇషాన్ వికెట్ కీపర్‌గా ఆడాడు. కానీ ఇప్పుడు అతను జట్టులో లేడు. కారణమేంటో ఎవరికీ తెలియదు. ఓపెనింగ్ స్థానాల్లో ఖాళీ లేదు. కోహ్లి నాలుగులో కాకుండా మూడులో ఆడతాడు. కాబట్టి వికెట్ కీపర్ మిడిలార్డర్‌లో ఆడాల్సి వస్తుంది. అలాంటి ఆటగాళ్లు కాబట్టే జితేశ్, శాంసన్ జట్టులో ఉన్నారు" అని టీమ్ఇండియా మాజీ బ్యాటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. "మ్యాచ్‌లు ఆడే అవకాశం లేకుండానే జట్టుతో ప్రయాణించడం వల్ల ఇషాన్ సంతోషంగా లేడు. ప్రస్తుతం అతను విరామం తీసుకున్నాడు. వెకేషన్‌లో ఉన్నాడు. అయినా సెలక్టర్లు ఇషాన్‌ను దాటి చూస్తున్నారు. కేఎస్ భరత్ ఉండగా ఇంగ్లాండ్‌తో అయిదు టెస్టుల సిరీస్‌కు ఇషాన్‌ను ఎంపిక చేస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్ అనే కాదు సమీప భవిష్యత్‌లో మూడు ఫార్మాట్లలోనూ ఇషాన్ జట్టులోకి రావడం అసాధ్యంగా కనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు వన్డేలతో పాటు టెస్టుల్లోనూ కేఎల్ రాహుల్ వికెట్‌కీపర్ బ్యాటర్‌గా ఉన్నాడు. టీ20ల్లో జితేశ్ వైపు చూస్తున్నారు. పంత్ కోలుకుని వస్తే అప్పుడు అతనే వికెట్ కీపర్ అవుతాడు. దీంతో 25 ఏళ్ల ఇషాన్ కెరీర్ ఇప్పుడే ప్రమాదంలో పడిందనే చెప్పాలి. ఇప్పటివరకూ టీమ్ఇండియా తరపున 32 టీ20లు ఆడిన అతను 25.67 సగటుతో 796 పరుగులు మాత్రమే చేశాడు. గత 10 ఇన్నింగ్స్‌లో అయితే కేవలం 17 సగటుతో 170 పరుగులే సాధించాడు. తిరిగి పుంజుకుని, జట్టులోకి వచ్చేందుకు ఐపీఎల్ రూపంలో ఇషాన్‌కు అవకాశం ఉ ంది. మరి మార్చిలో ఆరంభమయ్యే ఈ లీగ్ అతని కెరీర్‌కు అత్యంత కీలకమైందనే చెప్పాలి.

# ఆత్మకథ రాస్తున్నా.. ఎన్నో సంచలన విషయాలు

## మీతో పంచుకోబోతున్నా : వార్నర్



సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పాడు. తాను ఆత్మకథ రాస్తున్నానని, అందులో సంచలన విషయాలు ఉండబోతున్నాయని, ప్రతి ఒక్కరూ షాక్ అవుతారని డేవిడ్ బాయ్ తెలిపాడు. అయితే.. ఆ పుస్తకం పేరు ఏంటి? ఎప్పుడు విడుదల కానుంది? అనే విషయాలు మాత్రం వార్నర్ చెప్పలేదు.

'అవును.. నేను నా ఆత్మకథ రాస్తున్నా. పుస్తకం ద్వారా ఎన్నో సంచలన విషయాలను మీతో పంచుకోబోతున్నా. ఆ బుక్ ఎందరినో షాక్‌కు గురి చేస్తుంది. అంతేకాదు నా కెరీర్‌ను కుదిపేసిన సాండ్‌పేపర్ వివాదం గురించి కూడా ప్రస్తావించబోతున్నా' అని వార్నర్ వెల్లడించాడు.

ప్రపంచంలోని విధ్వంసక ఓపెనర్లలో ఒకడిగా పేరొందిన వార్నర్ ఆటకు విజయంతో వీడ్కోలు పలికాడు. అదే సమయంలో వన్డేలకు కూడా రిటైర్మెంట్ పలుకుతున్నానని ప్రకటించాడు. ఇకపై టీ20 లీగ్స్‌లో మాత్రమే కనిపిస్తానని చెప్పిన వార్నర్ ..శరీరం సహకరిస్తే చాంపియన్స్ ట్రోఫీ 2025కు అందుబాటులో ఉంటానని తెలిపాడు. కెరీర్ ఆసాంతం దూకుడే మంత్రగా ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఆస్ట్రేలియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. నాలుగు ఐసీసీ ట్రోఫీలు గెలిచిన ఆసీస్ జట్టులో సభ్యుడైన వార్నర్ ఓపెనర్‌గా పలు రికార్డులు నెలకొల్పాడు. టెస్టులు, వన్డేలు, టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన తొలి ఓపెనర్‌గా వార్నర్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ రికార్డను అతడు బద్దలు కొట్టాడు. వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సచిన్ 45 శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ లెఫ్ట్ హ్యాండర్ 451 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. మాస్టర్ బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు.

# 'అర్జున' అందుకున్న షమీ

### ఇప్పటివరకు ఎంతమంది క్రికెటర్లు ఈ అవార్డు తీసుకున్నారో తెలుసా..?



టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ మంగళవారం ఢిల్లీలో రాష్ట్రపతి చేతులమీదుగా క్రీడలలో ప్రభుత్వం అందజేసే రెండో అత్యున్నత పురస్కారమైన అర్జున అవార్డును అందుకున్నాడు.

గత కొన్నాళ్లుగా టీమిండియా తరఫున నిలకడగా రాణిస్తున్న షమీ.. గత నాలుగేండ్లుగా అంతర్జాతీయ స్థాయిలో 127 వికెట్లు పడగొట్టాడు. ఇక గతేడాది భారత్ వేదికగానే జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో 24 వికెట్లు సాధించాడు. షమీ అర్జున అవార్డు అందుకున్న నేపథ్యంలో ఇప్పటిదాకా ఎంతమంది క్రికెటర్లు ఈ ఘనత సాధించారు..? వారి వివరాలు ఇక్కడ చూద్దాం. భారత క్రికెట్ జట్టులో అర్జున అవార్డు అందుకున్నవారిలో షమీ 58వ క్రికెటర్. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న క్రికెటర్లలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అజింక్యా రహానే, అశ్విన్, ఛతేశ్వర్ పుజారా, రవీంద్ర జడేజాలు కూడా ఈ జాబితాలో ఉన్నారు.

# 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' రేసులో కమిన్స్..

## మహిళల విభాగంలో ఇద్దరూ మనోళ్లే

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'నామినీస్ పేర్లను ప్రకటించింది. మహిళల, పురుషుల క్రికెట్‌లో డిసెంబర్ నెలలో అదరగొట్టిన ముగ్గురిని పేర్లను వెల్లడించింది. పురుషుల విభాగంలో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిఫ్స్, బంగ్లాదేశ్ పేసర్ తైజుల్ ఇస్లాం పోటీపడుతున్నారు. ఓటింగ్ అనంతరం ఈ ముగ్గురిలో విజేత ఎవరో ఐసీసీ ప్రకటించనుంది.

ఇక మహిళల విషయానికొస్తే.. ఇద్దరు భారత క్రికెటర్లు ఈ అవార్డు రేసులో నిలిచారు. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్‌స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ల మధ్య గట్టి పోటీ నెలకొంది. జింబాబ్వే బౌలర్ల ప్రీసియస్ మరంగే తొలిసారి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు బరిలో నిలిచింది. డిసెంబర్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్, ఆస్ట్రేలియాతో జరిగిన ఏకైక టెస్టులో జెమీమా అదరగొట్టింది. ఆసీస్‌పై రెండు వన్డేల్లో 82, 44 పరుగులతో సత్తా చాటింది. బ్యాటుతో, బంతితో చెలరేగిన దీప్తి టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషించింది. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కమిన్స్ అద్భుతంగా రాణించాడు. మెల్‌బోర్న్ టెస్టులో పది వికెట్లు పడగొట్టి ఆసీస్‌ను ఒంటి చేత్తో గెలిపించాడు. న్యూజిలాండ్‌తో డిసెంబర్‌లో జరిగిన టెస్టు సిరీస్‌లో తైజుల్ ఇస్లాం నిప్పులు చెరిగాడు. తొలి టెస్టులో ఆరు వికెట్లు తీసి బంగ్లా చారిత్రాత్మక విజయంలో భాగమయ్యాడు. అంతకాదు రెండో టెస్టులో ఐదు వికెట్లతో టిమ్ సౌథీ సేనను హడలెత్తించాడు. అయితే.. రెండో టెస్టులో ఫిలిఫ్స్ ఐదు వికెట్లు తీయడమే కాకుండా 87 రన్స్ కొట్టాడు.

# అబ్బే.. అసలేం బాలేదు..! న్యూలాండ్స్ పిచ్‌పై ఐసీసీ రేటింగ్..



భారత్ – దక్షిణాఫ్రికా మధ్య ఇటీవలే కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ వేదికగా రెండురోజుల్లోనే ముగిసిన టెస్టుకు వాడిన పిచ్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా స్పందించింది. ఈ పిచ్‌కు ఐసీసీ 'సంతృప్తికరంగా లేదు' అంటూ రేటింగ్ ఇచ్చింది. బౌలర్లకు అత్యంత అనుకూలంగా బ్యాటర్లకు చుక్కలు చూపించిన పిచ్‌పై ఐసీసీ అంసతృప్తి వ్యక్తం చేసింది. న్యూలాండ్స్ పిచ్‌కు పూర్ రేటింగ్‌తో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది. ఐసీసీ నిబంధనల ప్రకారం ఒక పిచ్ (వేదిక) కు ఆరు డీమెరిట్ పాయింట్లు గనక వస్తే ఆ పిచ్‌ను ఏడాది పాటు నిషేధం విధిస్తారు. అంటే ఆ వేదికలో ఏడాదిపాటు ఎటువంటి ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగవు. న్యూలాండ్స్ పిచ్‌పై ఐసీసీ మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ స్పందిస్తూ%ా% 'న్యూలాండ్స్ పిచ్ బ్యాటింగ్ చేసేందుకు చాలా కష్టంగా ఉంది.. ఈ పిచ్‌పై బంతి త్వరగా బౌన్స్ అవుతుంది. మ్యాచ్ మొత్తం ఇదే పరిస్థితి కనిపించింది. బ్యాటర్లకు షాట్స్ ఆడేందుకు పిచ్ ఏమాత్రం అనుకూలంగా లేదు. మ్యాచ్‌లో కొంతమంది బ్యాటర్ల గ్లవ్స్‌కు కూడా బౌన్స్ అయిన బంతులు బలంగా తాకాయి. అనూహ్యమైన బౌన్స్ కారణంగా పలువురు బ్యాటర్లు వికెట్ సమర్పించుకున్నారు..' అని తన రిపోర్టులో పేర్కొన్నాడు.

642 బంతుల్లోనే ముగిసిన ఈ టెస్టులో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న సఫారీ జట్టు.. 55 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 153 రన్స్ మాత్రమే చేయగలిగింది. ఆట తొలిరోజే బౌలర్లు ఏకంగా 23 వికెట్లు పడగొట్టారు. సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 176 పరుగులు చేయగా లక్ష్యాన్ని (79) భారత్.. మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# వార్నర్ అంత గొప్ప క్రికెటరేమీ కాదు..



ఇటీవలే టెస్టులతో పాటు వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన డేవిడ్ వార్నర్‌పై ఆస్ట్రేలియా మాజీ కోచ్ జాన్ బుకానన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. అతడేం గొప్ప క్రికెటర్ కాదని, అసలు 'గ్రేట్' అనేంత స్థాయిలో వార్నర్ చేసిందేమీ లేదని బుకాకన్ వ్యాఖ్యానించాడు. డాన్ బ్రాడ్‌మన్, గ్లెన్ మెక్‌గ్రాత్, షేన్ వార్న్ లతో పోల్చితే వార్నర్ సాధించిందేముందని బుకానన్ ప్రశ్నించాడు. వార్నర్ 'గ్రేట్ క్రికెటర్' కాదా..? అని అడిగిన ప్రశ్నకు బుకానన్.. 'నేనైతే అలా అనుకోవడం లేదు' అని చెప్పుకొచ్చాడు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బుకానన్ మాట్లాడుతూ 'అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో వార్నర్ అద్భుతంగా ఆడాడు. టెస్టులలో అతడి ఖాతాలో 8 వేలకు పైగా పరుగులున్నాయి. వంద టెస్టులు, 160 వన్డేలు, వందకు పైగా టీ20లు ఆడి తనదైన ముద్రవేశాడు. అతడి బ్యాటింగ్ సగటు కూడా మెరుగ్గా ఉంది. యావరేజ్‌తో పాటు స్ట్రైక్ రేట్ కూడా బాగుంది. ప్రదర్శనలపరంగా చూస్తే వార్నర్ ఇతర క్రికెటర్ల కంటే మెరుగ్గా ఆడాడు కానీ, క్రికెట్‌లో 'గ్రేట్' అనిపించుకునేంత గొప్పగా వార్నర్ ఏమీ చేయలేదని నా అభిప్రాయం. గ్రేట్ అనిపించుకోవాలంటే క్రికెట్‌లో మరెవరూ అతడు సాధించిన రికార్డుల దరిదాపుల్లోకి రాకూడదు. ఆ జాబితాలో చూసుకుంటే ఆసీస్ నుంచి డాన్ బ్రాడ్‌మన్, గ్లెన్ మెక్‌గ్రాత్, షేన్ వార్న్‌లు మాత్రమే గ్రేట్ అని నా అభిప్రాయం. కచ్చితంగా వార్నర్ అయితే ఆ కేటగిరీలో లేడు..' అని అన్నాడు.

అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో వార్నర్.. 112 టెస్టులాడి 8,786 పరుగులు చేశాడు. 161 వన్డేలలో 6,932 రన్స్ సాధించిన అతడు.. 99 టీ20లలో 2,894 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా క్రికెట్‌లో పరుగుల పరంగా అత్యధిక రన్స్ చేసిన క్రికెట్ (మూడు ఫార్మాట్లు)లో రికీ పాంటింగ్ (27,368) తర్వాత డేవిడ్ వార్నర్ (18,612) ఉ న్నాడు. స్టీవ్ వా (18,496), అలెన్ బోర్డర్ (17,698) వంటి దిగ్గజాలు కూడా వార్నర్ కిందే ఉండటం గమనార్హం.

# భారత హాకీ జట్టుకు డచ్ కోచ్..

## అతడి ట్రాక్ రికార్డు తెలుసా..?



ప్యారిస్ ఒలింపిక్స్ మందు హాకీ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. డచ్ కోచ్ హెర్మన్ క్రూయిజ్ ను హై ఫర్మార్మెర్స్ డైరెక్టర్‌గా నియమించింది. కోచ్‌గా రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న హెర్మన్‌ను హై ఫర్మార్మర్స్ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్టు మంగళవారం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న హెర్మన్‌ను హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టర్కీ అభినందించాడు. ఏడాది సెప్టెంబర్ వరకు హెర్మన్ ఈ పదవిలో కొనసాగనున్నాడు. ఈ సమయంలో అతడు జాతీయ స్థాయిలో సీనియర్, జూనియర్ జట్లకు తన సేవలందించనున్నాడు. గతంలో జూనియర్ వరల్డ్ కప్‌లో భారత మహిళల, పురుషుల జట్లకు మెలకువలు నేర్పించిన అనుభవం అతడికి ఉంది. సర్టిఫైడ్ కోచ్, ఎడ్యుకేటర్ అయిన హెర్మన్ ప్రత్యర్థి జట్లకి తగ్గట్టు వ్యూహాలు పన్నడం, డిఫెన్స్‌ను బలోపేతం చేయడం, కీలక సమయాల్లో ఒత్తిడికి లోనవ్వకుండా ఉండడం వంటి అంశాలపై ఆటగాళ్లకు తర్ఫీదు ఇవ్వడంలో దిట్ట. కోచ్‌గా సుదీర్ఘ అనుభవమున్న హెర్మన్ ఎన్నో విజయాలు చవిచూశాడు.

అతడి ఆధ్వర్యంలో డచ్ క్లబ్ డెన్ బాస్చ్ ఏకంగా ఎనిమిదిసార్లు యూరోపియన్ కప్ చాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత నెదర్లాండ్స్ మహిళల జట్టుకు 2006 నుంచి 2008లో కోచ్‌గా సేవలందించాడు. బెలారస్ ఇండోర్, ఔట్‌డూర్ జట్లకు 2016 నుంచి 2023 ఆగస్టు వరకూ కోచ్‌గా పని చేశాడు.

# నిద్రలోనే ప్రాణాలు విడిచిన జర్మనీ ఫుట్‌బాల్ దిగ్గజం



ప్రపంచ ఫుట్‌బాల్‌లో మరో విషాదం నెలకొంది. జర్మనీ ఫుట్‌బాల్ దిగ్గజం ఫ్రాంజ్ బెకెన్‌బౌర్ కన్నుమూశాడు. రెండుసార్లు ఫిఫా వరల్డ్ కప్ చాంపియన్ అయిన ఫ్రాంజ్ 78 ఏండ్ల వయసులో నిద్రలోనే తుదిశ్వాస విడిచాడు. ఈ విషాద వార్త చెవినపడంగానే అభిమానులు శోక సంద్రంలో మునిగిపోయారు. వెస్ట్ జర్మనీ కెప్టెన్‌గా 1974లో వరల్డ్ కప్ ట్రోఫీ అందుకున్న ఫ్రాంజ్.. 1990లో కోచ్‌గా ప్రపంచ కప్ ట్రోఫీని ముద్దాడాడు. అంతేకాదు 1972లో ప్రతిష్మాత్మకమైన యూరో చాంపియన్‌షిప్ ట్రోఫీ విజేతగా నిలిచాడు. జర్మనీ లీగ్‌లో ఐదుసార్లు టైటిళ్లు కొల్లగొట్టిన ఘనత ఫ్రాంజ్ సొంతం.

వరల్డ్ కప్ ట్రోఫీతో ఫ్రాంజ్ బెకెన్‌బౌర్

ఫ్రాంజ్ వెస్ట్ జర్మనీ తరఫున 104 మ్యాచ్‌లు, బేర్న్ మ్యునిచ్ తరఫున 400లకు పైగా మ్యాచ్‌లు ఆడాడు. కెరీర్ ఆసాంతం ఆయన 582 మ్యాచ్‌లు ఆడాడు. రిటైర్మెంట్ తర్వాత కోచ్ అవతారమెత్తిన ఫ్రాంజ్ తన ముద్ర వేశాడు. కోచ్‌గా అనుభవం లేకపోయినా వెస్ట్ జర్మనీని వరుసగా రెండు పర్యాయాలు(1986, 1990) ఫైనల్స్‌కు చేర్చాడు. దాంతో ఫుట్‌బాల్ చరిత్రలోనే ఆటగాడు, కోచ్‌గా వరల్డ్ కప్ ట్రోఫీ గెలిచిన రెండో వ్యక్తిగా ఫ్రాంజ్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు బ్రెజిల్ లెజెండ్ మరియో జగల్లో.. ప్లేయర్, మేనేజర్‌గా ప్రపంచ కప్ ట్రోఫీని అందుకున్నాడు.

బాధాకరమైన విషయం ఏంటంటే..? రెండు రోజుల వ్యవధిలోనే ఈ ఇద్దరూ కన్నుమూశారు.

# ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్‌లో సింధు, ప్రణయ్

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు మళ్లీ కోర్డులో అడుగుపెట్టనుంది. గాయం కారణంగా ఫ్రెంచ్ ఓపెన్ నుంచి వైదొలిగిన ఆమె ప్రతిష్ఠాత్మక ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్ లో బరిలోకి దిగనుంది.

మలేషియాలో ఫిబ్రవరి 13 నుంచి జరిగే ఈ టోర్నీకోసం మంగళవారం భారత బ్యాడ్మింటన్ సమాఖ్య ఆటగాళ్ల జాబితాను ప్రకటించింది.

థామస్ కప్(2022) విజేతలు, ఆసియా గేమ్స్(2023)లో వెండి పతకం సాధించిన షట్లర్లను ఎంపిక చేసింది. మహిళల విభాగానికి సింధు నేతృత్వం వహించనుండగా.. పురుషుల బృందాన్ని స్టార్ ఆటగాళ్లు హెచ్ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్‌లు నడిపించనున్నారు.

పురుషుల జట్టు : హెచ్ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్, చిరాగ్ శెట్టి, సాత్విక్ సాయిరాజ్, ధ్రువ్ కపిల, అర్జున్, సూరజ్ గోవలా, పృథ్వీ రాయ్. మహిళల జట్టు : పీవీ సింధు, అన్మోల్ ఖార్బ్, తన్వీ శర్మ, అష్మిత చల్హిత, త్రెస్సా జాలీ, గాయత్రి గోపిచంద్, అశ్వినీ పొన్నప్ప, తనీష క్రాస్టో, ప్రియా దేవీ కొంజెంబమ్, శ్రుతి మిశ్రా.

ఈ టోర్నీలో టీమ్ ఈవెంట్ భారత్‌కు కీలకం కానుంది. ఎందుకంటే..? ఫైనల్‌కు చేరితే ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తుకు అవసరమైన పాయింట్లు దక్కుతాయి. అందుకని షట్లర్లు టీమ్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్‌పై దృష్టి పెట్టనున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**